KSR02B122 C

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
మే 22, 2016

స్నేహ

కురుల కుట్టి

కథా నిలయం
ENTERED
శ్రీకాకుళం

మైసూర్ చందనాలు

రాచరికపు తారలు

సోహా

బాలీవుడ్ తారల్లో రాజ కుటుంబానికి చెందిన వారెవరని అడిగితే మనందరికీ మనీషా కొయిరాలా పేరు గుర్తొచ్చేస్తుంది. నేపాల్ రాజకుటుంబానికి చెందిన ఈ యువరాణే కాక మరికొందరిదీ రాయల్ బ్లడ్‌లైనే. బాలీవుడ్‌లో పేరొందిన దర్శకురాలు మన తెలుగమ్మాయి కిరణ్ రావ్ అమీర్ ఖాన్ భార్యగానే ఎక్కువ మందికి తెలుసు. ఆమె తండ్రి తాతగారు రామేశ్వర రావ్ తెలంగాణాలోని వనపర్తి ప్రాంతానికి ఒకప్పటి రాజు. తన తల్లి తరపు మొదటి సోదరే నటి అదితి రావ్. 'మైనే ప్యార్ కియా' అదే మన 'ప్రేమ పావురాలు' ఫేమ్ భాగ్యశ్రీ మహారాష్ట్రలోని సంగ్లీ రాజకుటుంబీకురాలు. తండ్రి విజయ సింగ్‌రావ్ పట్వర్ధన్‌ను ఇప్పటికీ సంగ్లీ ప్రాంతానికి రాజుగా స్థానికులు గౌరవిస్తారు. ఇక తెలంగాణ వనపర్తిలో పుట్టిన అదితి రావ్ హైదరి మరెవరో కాదు అక్బర్ హైదరి ముని మనవరాలు. వనపర్తి రాజు రామేశ్వర రావ్, హైదరాబాద్‌లో ప్రముఖ విద్యావేత్త, ఓరియంటల్ బ్లాక్ స్వాన్ పబ్లిషింగ్ హౌజ్ ఛైర్‌పర్సన్ శాంతా రామేశ్వర రావ్ ఆమె తల్లి తరపు తాతా నానమ్మలు. త్రిపుర రాచరిక కుటుంబాలకి చెందిన అమ్మాయిలు రియా, రైమా సేన్‌లు. వారి తండ్రి నానమ్మ మహారాష్ట్ర బరోడా ప్రాంతానికి చెందిన సయాజీ రావ్ గైక్వాడ్-3 మహారాజు ఒక్కగానొక్క కూతురు. ఇక ఆమె తల్లి తరపు నానమ్మ ఇలాదేవి కూచ్ బెహార్ రాకుమారి. జైపూర్ మహారాణి గాయత్రి దేవికి అక్క కూడా. సైఫ్, సోహా అలీ ఖాన్ అన్నచెల్లెళ్లు హర్యానా ప్రాంతంలోని పటౌడీ రాజకుటుంబీకులు. తండ్రి అలీ ఖాన్ పటౌడీ భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అనే విషయం తెలిసిందే. ఆయన (1952-71)ల మధ్య స్వల్పకాలం పాటు పటౌడీ నవాబుగా ఉన్నారు. వీళ్ల తండ్రి తరపు తాతయ్య ఇఫ్తిఖార్ అలీ ఖాన్ పటౌడీ ఆ ప్రాంతాన్ని పాలించిన ఎనిమిదో నవాబు. అలానే వారి నానమ్మ సాజిదా సుల్తాన్ భోపాల్ రాజు బేగమ్. రాచరికపు ఆనవాళ్లు కలిగిన మరో తార సోనల్ చౌహాన్. ఉత్తర్‌ప్రదేశ్ మైన్‌పురి ప్రాంతపు రాజపుత్ వంశీయులు ఆమె తల్లిదండ్రులు. ●

భాగ్యశ్రీ

అదితిరావ్

కిరణ్ రావ్

రైమాసేన్

KSR02B122

వెలుగు పూలు

69 ఏళ్లుగా ప్రభుత్వం చేయలేనిది నలుగురు బెంగళూరు విద్యార్థులు చేశారు. ఓ గ్రామానికి కాంతులనందించారు. ఈ చిరు దివ్వెల ప్రయత్నానికి మరికొందరు దీపం పట్టారు. పశ్చిమ కనుమల్లో ఎవరికీ పట్టని కర్నాటక గ్రామాలు ఖంగావ్, ఘట్కునాంగ్‌ల్లో సోలార్ వెలుగులతో చీకట్లకు సరిహద్దులు గీశారు. పక్కనే కాళీ నదిపై 110 మెగావాట్ల సూపా జల విద్యుత్ ప్రాజెక్ట్ ఉన్నా కూడా విద్యుల్లతలు అల్లుకోని గ్రామాలు ఆ అడవుల్లో ఎన్నో. ఇప్పుడు వాటిలో కూడా రెండో సూరీడు వెలుగనున్నాడు.

బెంగళూరు ఎమ్మెస్ రామయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ పూర్వ విద్యార్థులు సన్నీ అరోకియా స్వామి, బాలచంద్ర ఎం హెగ్డే, కుమార స్వామి, కోట్రేశ్ వీరాపురా. 23 ఏళ్ల ఈ మిత్రుల బృందం తమ చదువుల వల్ల లాభం పొందాల్సింది తామే కాదు సమాజం కూడా అని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ సమాజం పట్టణాల్లో కాదు. ఈ సమాజం అడవుల్లో తప్పిపోయినది. అదే గిరిజనుల గ్రామం. వాటిని వెతుక్కుంటూనే ఈ ఏడాది ఫిబ్రవరిలో పశ్చిమ కనుమల్లోని గోవాకి వెళ్లే మార్గం పక్కగా కొన్ని కిలోమీటర్ల దూరంలో అడవుల్లో ఉన్న గ్రామాల్లోకి వెళ్లారు. ఉత్తర కన్నడ జిల్లాలోని జోయిడా తాలూకా పరిధిలోకి వస్తాయి ఖంగావ్, ఘట్కునాంగ్ గ్రామాలు. గ్రామాల ఎంపిక కోసం వాళ్లే ఓ సర్వే చేసుకున్నారు. ఒక్కొక్క మైలు దాటుతున్న కొద్దీ మట్టి రోడ్లు కూడా కనుమరుగైపోయాయి. అంతా బురదమయం. విద్యుత్ స్తంభాలు తీగెలెప్పుడో బై చెప్పేశాయి. ఇక ఈ మారుమూల గ్రామాలకు చేరుకునేసరికి అంధకార లోకంలోకి అడుగెట్టిన అనుభూతికి లోనయ్యారు. అసలే అటవీ ప్రాంతం సాయంత్రానికే చీకట్లు చుట్టుముట్టేశాయి. గ్రామస్తులంతా రైతు కూలీలే. దగ్గరి ప్రాంతాలు, గోవాకు వెళ్లి పనిచేసుకు వస్తుంటారు. వారి వెతలు తెలుసుకోవాలంటే వారితో కొన్ని రోజులు గడపాలని క్యాంప్ వేశారు. "తొలి రాత్రే గాఢాంధకారం గుబులు రేపింది. రెండు రోజులు మనం ఉంటానికే చాలా ఇబ్బంది పడ్డాం. వీళ్లు నిత్యం ఎలా ఉండగలుగుతున్నారని" మిత్రులు ఆ నిద్ర పట్టని రాత్రుళ్లు చర్చించుకున్నారు. సోలార్ విద్యుత్ వ్యవస్థ ఈ గ్రామం వెతల్ని తీరుస్తుంది కదా అని ఐడియా తట్టింది. అది కూడా తమ విద్యకు సంబంధించిన సబ్జెక్టే కదా అనుకుని ప్రాజెక్ట్‌గా ఆ గ్రామాల విద్యుద్దీకరణనే తీసుకున్నారు.

ప్రాజెక్ట్ 'బెలకు'

తమ కళాశాల యాజమాన్యాన్ని కలసి తమ ప్రాజెక్ట్ 'బెలకు' (వెలుగు) గురించి వివరించి 20 మంది ఈఈ ఫైనలియర్ విద్యార్థుల సాయం తీసుకున్నారు. ఆ గ్రామాల అవసరాలకు తగ్గట్టుగా ఓ సోలార్ విద్యుత్ వ్యవస్థకు తమ కళాశాల ల్యాబ్‌లో మెరుగులు దిద్దారు. లెక్చరర్ల ప్రోత్సాహంతో వారి ప్రాజెక్ట్‌కు సరిపడా సాంకేతికత అందింది. యాజమాన్యం ఇతర మిత్రుల అండదండలతో పరికరాల్ని సమకూర్చుకున్నారు. ప్రతి వారాంతాల్లో ల్యాబ్‌లో మిత్రులందరూ కలుసుకుని ఓ ప్రొటోటైప్‌ను రూపొందించారు. తొలుత కొందరు వెళ్లి ఓ ఇంట్లో దాని మన్నికను పరిశీలించి కొన్ని పరీక్షలు నిర్వహించారు. ఆ రోజున ఆ సాయంత్రం ఆ కొత్త వెలుగులు గ్రామంలోని వారందరినీ వారి చుట్టూ వెలుతురు పురుగుల్ని చేశాయి. ఆ కొత్త వెలుగుకు చిన్నారులు కేరింతలు కొట్టారు. అదే వారి విజయ చిహ్నంగా భావించి మిత్రులు కళాశాలకు వెనుదిరిగారు. విజయాన్ని డిపార్ట్‌మెంట్ హెడ్‌కు వివరించారు. ప్రొటోటైప్‌ను చూసి మరో 20 వ్యవస్థల్ని తయారుచేశారు. ఒక్కొక్క దానికి 20 వేల రూపాయల ఖర్చయింది. ప్రతి వ్యవస్థలో ఒక ట్యూబ్‌లైట్, మూడు బల్బులు, ఒక 65 ఏహెచ్ బ్యాటరీ, 100 డబ్ల్యుపీ సోలార్ ప్యానెల్ ఉంటాయి. ఇవి ఒక సారి చార్జ్ అయితే రెండు రోజుల పాటు విద్యుత్ వెలుగులనిస్తాయి.

అందరూ కలసి ఆ గ్రామాలకు వెళ్లి సోలార్ విద్యుత్ వ్యవస్థను ఇళ్లలో అమర్చారు. కాగడాల వెలుగులో వ్యవస్థల అనుసంధానం పూర్తి చేశారు. వాటిని సరిగ్గా ఎలా ఉపయోగించాలనే దానిపై అవగాహన తరగతులు నిర్వహించారు. కాస్తో కూస్తో ఎలక్ట్రీషియన్ పని తెలిసిన వ్యక్తికి పూర్తిస్థాయి శిక్షణనిచ్చి వాటి బాగోగుల్ని చూసుకునే బాధ్యతను అప్పజెప్పారు. ఇదంతా ఏప్రిల్ నాటికి పూర్తయ్యింది. తొలి సౌర దీపం వెలగగానే తమ జీవితాలు మారిపోయాయని గ్రామస్తులు ఉద్వేగంతో విద్యార్థులకు కృతజ్ఞతలు చెప్పారు. జీవితంలో అంత కన్నా గొప్ప రోజు మరోటి ఉండదని నలుగురు మిత్రులు కూడా తమ ఉద్వేగాన్ని పంచుకున్నారు. ఇప్పుడా ఉద్వేగమే మరి కొన్ని గ్రామాల్లో ఆనందోద్వేగాలు రేపనున్నాయి. కుక్కుట్టె, కిండాలె, కరంజీ, సౌలావలి, గౌలీవాడ, సులావలి, పద్శేట్ గ్రామాల్లో కూడా సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని పని ప్రారంభించారు. నిజమైన చదువు సంధ్యలంటే ఇవే. ✦

స్టార్...............3
కురుల కుట్టి...

ప్రత్యేకం............... 4
'మాయా'వండర్ కిడ్

కార్టూన్ పంచ్......... 5

వింతలోకం..................10
తినే బెలూన్లు

వినూత్నం..............11
ప్లాస్టిక్ గృహాల గ్రామం

కొత్త పుస్తకాలు...............14
గుండె తడితో నివాళులు

ఇండెక్స్

100 మైసూర్ చందనాలు

అట్టమీది కథ.........6

సందర్భం - 12
చదివితే ఇక్కడే చదవాలి
(అదీ సీటొస్తే..!)

తెలుసా....................15
ప్రాణి కోటి ఊపిరి

సేవ 16
సైకిల్ లైబ్రరీ

కథ...............18
చరమాంకం

రుచి....................21
పోహా

బాల నేస్తాలు.............22
బాస్కింగ్ షార్క్

పద వికాసం..........24

కథానిలయం

బిడ్డకు గాయం అయితే తల్లి మనసు ఎంతగా క్షోభిస్తుందో చూపించింది అనాకారి అమ్మ కథ. తెలుగు కథ పుట్టుక (1879) నాటి నుంచి ఎదిగిన క్రమం, ఆ యజ్ఞంలో పాలుపంచుకున్న వేలాది రచయితల పరిచయం, మొదలైనవి భావితరం వారు పరిశీలన నిమిత్తం భద్రపరుస్తున్న సాహితీ మిత్రులకు శతకోటి వందనాలు. మారథాన్‌లో రికార్డులు సృష్టించిన 'యంగ్' పసితనంలో తండ్రి నుండి ఎదుర్కొన్న చిత్రహింసలు కలచి వేశాయి. మామిడి పండ్లపై సమగ్ర సమాచారం, తాండ్ర తయారీ కుటీర పరిశ్రమగా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగించాయి. బస్ డ్రైవర్‌గా స్టీరింగ్ పట్టిన వసంతకుమారి, సైగల భాషతో నడుస్తున్న ముంబైలో రెస్టారెంట్ కథనాలు ఆకట్టుకున్నాయి.

టి. సత్యనారాయణ మూర్తి,
విశాఖపట్టణం

అభినందనీయం

ఈ వారం స్నేహ సంచిక చాలా ఆకర్షణీయంగా ఉంది. అల్లో మామిడి పళ్లో, ప్రత్యేక వ్యాసం ద్వారా మామిడిలో రకాల

గురించి తెలుసుకున్నాం. ఈ వారం కథ చాలా బాగుంది. వారం వారం చక్కటి రచనలతో మంచి మంచి అంశాలని ప్రచురిస్తున్న మీకు అభినందనలు. మరిన్ని మంచి విషయాలను అందిస్తారని ఆకాంక్షిస్తున్నాం.

-ఎల్. ప్రఫుల్లచంద్ర, ధర్మవరం

చీమల కథలు

వినోదాన్ని అందించేందుకు సరదాగా తీసిన చిత్రాలే అయినా చీమల కథల చిత్రాలు ఆకట్టుకున్నాయి. చిన్న చిన్న మార్గాల్లో నక్కి పెద్ద సైన్యంలా సాగిపోయే చీమల చేష్టలను కళ్లకు కట్టినట్టు వివరించారు. వేసవిలో లభించే రకరకాల మామిడిపళ్ల సమాహారం అల్లో మామిడి పళ్లో ఆద్యంతం చదివించింది. మాకు తెలీని ఎన్నో కొత్త రకాల మామిడి పండ్ల గురించి తెలుసుకున్నాం. ప్రపంచ ప్రఖ్యాత మోడల్ అవ్వాలనుకున్న అనుష్కా శర్మ ప్రఖ్యాత నటిగా స్థిరపడి మంచి గుర్తింపు తెచ్చుకోవడం అభినందనీయం. సైగల విందు, వలస పక్షుల పస, బైకర్ నారీమణులు, రీల్‌పై రియల్ ప్లేయర్లు, ఇప్పుడు కూడా రావా అమ్మ కథ బాగున్నాయి.

-సాత్విక్, తెనాలి

ఆకట్టుకున్నాయి

మహిళా దినోత్సవంనాడు స్నేహ వార పత్రికలో ప్రచురించిన అంశాలన్నీ బాగున్నాయి. కష్టపడి పెంచి పెద్దచేసిన అమ్మ అనాకారి అని కన్నకొడుకే ఛీత్కరించడం, తను అలా ఉండడానికి కారణం తెలిసే సరికి ఆమె ప్రాణాలు విడిచిపెట్టటం కంటతడి పెట్టించింది. బైక్ రైడింగ్ అంటే మగవారికి సంబంధించిన క్రీడ అనే అపోహలను దూరంచేస్తూ భారత దేశంలోనూ మహిళా బైకర్ల బృందం ఉందని తెలిసి ఆశ్చర్యంతోపాటు ఆనంద పడ్డాం. కథానిలయం, మారథాన్ మనిషి, తొలి మహిళా బస్‌డ్రైవర్, వింత వృక్షాలు ఆకట్టుకున్నాయి. కార్టూన్‌పంచ్, జోక్స్ నవ్వు తెప్పించాయి. రకరకాల మామిడి రుచుల కథాంశం అల్లో మామిడి పళ్లో, వింతలోకం ఆద్యంతం చదివించాయి.

- అంబరీష్, కర్నూలు

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ.-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

ENTERED

కథా నిలయం

కురుల కుట్టి..

అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ చేసింది ఒకటే సినిమా. అదీ ప్రాంతీయ చిత్రం. అందులోనూ ముగ్గురు హీరోయిన్లలో ఈమె ఒకరు. పాత్ర చిన్నదైనా ఆ సినిమాలోని ప్రత్యేకతల్లో అనుపమ హెయిర్ స్టైల్ ఒకటి. తన బారైన ఒంపుల జుత్తు ఎఫెక్ట్ ఎలా ఉంటుందంటే ఆ లుక్‌లో ఓ హీరోయిన్‌ను చూడటం అదే కొత్త. సినిమాకే ఫ్యాషన్ స్టేట్‌మెంట్ అయిపోయిందది. ఇప్పుడా స్టైల్ స్టేట్‌మెంటే ఆమెను ఆఫర్లతో ఉక్కిరిబిక్కిరి చేసేస్తోంది.

- అనుపమ పరమేశ్వరన్ 1996 ఫిబ్రవరి 18వ తేదీన కేరళలోని త్రిస్సూర్ జిల్లాకు చెందిన ఇరింజలకుండలో జన్మించింది.
- అనుపమ ప్రస్తుతం కొట్టాయమ్‌లో కమ్యూనికేటివ్ ఇంగ్లీష్‌లో గ్రాడ్యుయేషన్ చేస్తోంది.
- ఒక పక్క డిగ్రీ చేస్తూనే మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది.
- ఓ ప్రకటనలో ఈమె ఫొటోను చూసిన దర్శకుడు ఆల్ఫోన్స్ పుతరెన్ తన చిత్రంలో కథానాయికగా అవకాశం ఇచ్చాడు.
- ఆయన దర్శకత్వంలో మలయాళ చిత్రం 'ప్రేమమ్'లో మొదట సారిగా నటించింది అనుపమ.
- మొదటి చిత్రమైనా ఓ అనుభవం ఉన్న నటిలా ఒదిగిపోయింది. పరమేశ్వరన్ నటనతో ప్రేక్షకులు మంత్రముగ్ధులైపోయారు.
- ఆ చిత్రం దక్షిణాది చలన చిత్రాలకు అందించే ప్రతిష్టాత్మక అవార్డు 'సీమా'కు నామినేట్ అయింది కూడా. ఈ రోజుల్లో ఈ చిత్రం ఏకంగా వంద రోజులు ఆడి సంచలనం సృష్టించింది.
- ఈ సినిమాలో ప్రత్యేకంగా చెప్పుకోదగిన విషయం ఆమె కురులు. ఏ చిత్రంలోనూ అటువంటి హెయిర్ స్టైల్‌లో కథానాయికను కేరళ ప్రేక్షకులు చూడలేదు.

- ఈ సినిమా దక్షిణాది భాషల్లో రీమేక్ చేసేందుకు ఆయా భాషల నిర్మాతలు రైట్స్ కొనుక్కున్నారు. అందులోని మేరీ పాత్రకు ఈమె మాత్రమే సరిపోతుందని రీమేక్ చేసిన ప్రతి భాషలోనూ అనుపమనే కథానాయికగా ఎంపిక చేస్తుండడం విశేషం.
- 'ప్రేమమ్'లో ఆమె నటన చూసి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ అ..ఆ (అనసూయ రామలింగం వర్సెస్ ఆనంద్ విహారి) చిత్రానికి కథానాయికగా ఎంపిక చేశారు. ఈ సినిమా కూడా జూన్ మొదటి తేదీన విడుదల కానుంది.
- రవితేజ నటించనున్న 'ఎవడో ఒకడు' చిత్రంలో కూడా అనుపమ ఒక హీరోయిన్. ఇందులో ప్రగ్యా జైస్వాల్, ఈమె కథానాయికలు. ధనుష్ ద్విపాత్రాభినయం చేసిన 'కొడి' చిత్రం కోసం మొదట కథానాయిక సమీన్ని అనుకున్నారు. కానీ, ధనుష్ 'ప్రేమమ్' చిత్రం చూసిన తర్వాత అనుపమను ఆమె స్థానంలో మార్పు చేశారు. త్రిషతో ఈమె కలిసి ఈ చిత్రం ముఖ్య పాత్ర పోషించింది.
- ఇటీవల తమిళ హీరో కార్తిక్‌తో మణిరత్నం ఓ చిత్రం తీయడానికి నిర్ణయించుకుని అందులో అనుపమను కథానాయికగా ఎంపిక చేశారు. మొదట కథ చెప్పినప్పుడు పాత్ర బాగుందని నటించేందుకు పరమేశ్వరన్ అంగీకరించింది. కొద్ది రోజుల తర్వాత మణిరత్నం ఫోన్ చేసి "స్క్రిప్ట్‌లో మార్పులు చేశాం. మీ పాత్ర కాస్త బోల్డ్‌గా ఉంటుంది" అని అనుపమతో చెప్పారట. ఇటువంటి పాత్రలు తాను చేయబోనని కరాఖండీగా చెప్పేసిందట. దీంతో ముంబై మోడల్‌ను ఆ చిత్రం కోసం ఎంపిక చేసుకున్నాడు.
- తెలుగు చిత్రసీమలోనే ఓ మంచి నటిగా రాణించాలన్నది ఈమె కల అని ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పింది.
- "నేను ప్రస్తుతం నా చదువుతో బిజీగా ఉండిపోతున్నాను. కానీ 'ప్రేమమ్' చిత్రం చేశాక నన్ను నేను చాలా మార్చుకోవాల్సి వస్తోంది. ఆ క్రమంలో రోజూ మారుతూనే ఉన్నాను. ఇక నుంచి సినిమాల్లో నటించేందుకు, నటిగా మారేందుకు గాను నా జీవన విధానమే మార్చాల్సి ఉంది" అని చెప్పింది అనుపమ.
- "నా కెరీర్ కోసం నా చదువును ఆపేయాలనుకుంటున్నాను. ఇక నుంచి రెగ్యులర్‌గా క్లాస్‌కు హాజరుకావడం సాధ్యం కావడం లేదు. అందుకని దూరవిద్యలో విద్యనభ్యసించడానికి ప్రయత్నిస్తా" అని పేర్కొంది.
- విద్యార్థిని అవడం వల్ల సినిమా హిట్టయ్యాక ఆమె ఎక్కడకెళ్లినా మేరీ (ప్రేమమ్ సినిమాలో పాత్ర పేరు) అనే పిలిచేవారు. ఒకానొక దశలో తాను స్వేచ్ఛ కోల్పోతున్నాను అని కూడా భావించిన సందర్భాలు అనుపమకు వచ్చాయంటే ఆమె నటనకు ఎంత అభిమానం పెరిగిందో అర్థమవుతుంది.

- కొప్పుశెట్టి దేవరాజు



'మాయా' వండర్ కిడ్

మెక్సికో అడవుల్లో తప్పిపోయిన మాయా నాగరికత ఆనవాళ్లు వెదుకులాటలో ప్రఖ్యాత పురాతత్త్వ శాస్త్రవేత్తలు, పరిశోధకులెందరో దశాబ్దాలు వెచ్చించారు. ఇంకా ఎన్నో రహస్యాలు, మిస్సింగ్ లింక్స్ వెలుగు చూడాల్సి ఉంది. వేలాది మంది పరిశోధకులు, చరిత్రకారులు, ట్రెజర్ హంటర్లు నిరంతరం ఆ నాగరికత ఆనుపానుల కోసం పరిశ్రమిస్తూనే ఉంటారు. వారందరి లెన్స్‌లకు అంతు పట్టని ఓ మాయన్ పట్టణం ఓ బుడతడి దృష్టి నుంచి మాత్రం తప్పించుకోలేకపోయింది. అదే కాదు ఏకంగా మాయన్ నాగరికతపై ఓ ల్యాండ్ మార్క్ సిద్ధాంతాన్ని చేసి ప్రఖ్యాత పరిశోధకులూ నోరెళ్లబెట్టేలా చేశాడు 15 ఏళ్ల కెనడా బాలుడు విలియమ్ గడౌరీ. ఇండియానా జోన్స్ కన్నా వండర్‌గా అనిపిస్తుంది ఈ బాల ఆర్కియాలజిస్ట్ పరిశోధన తీరు.

దక్షిణ మెక్సికో ప్రాంతంలోని దట్టమైన యుకటాన్ అరణ్యంలో ఎక్కడో దాగున్న ఆ పట్టణం జాడని ఇల్లు కదలకుండా కనిపెట్టేశాడు విలియం గడౌరీ. 2012లో ప్రళయం రాబోతోందని మాయా కేలండర్లలో ఉన్నదని ఊదరగొట్టినపుడు ఆ విషయం విలియమ్‌ను కూడా బాగా కంగారుపెట్టిందట. 2012 వెళ్లిపోయింది గానీ మాయా కేలండర్, నాగరికతల అంశాలు మాత్రం విలియం బుర్రను మాత్రం ఖాళీ చేయలేదు. అలా మాయన్ల గురించి సమాచారం సేకరించడం, విపరీతంగా చదవడం చేసేవాడు. తప్పిపోయిన కొన్ని ఆనవాళ్ల గురించి పరిశోధకులు చేస్తున్న వెదుకులాటల విషయాలు మనోడికి తెలిశాయి. తనకు అందుబాటులో ఉన్న పుస్తకాలు, సమాచారం, అంతర్జాలాన్ని వినియోగించి కొన్ని మిస్సింగ్ లింక్‌ల్ని కలిపే ప్రయత్నం మొదలెట్టాడు. అలా పరిశోధక ప్రపంచాన్ని ఊపేసే కీలక విషయాల్ని వెలుగులోకి తెచ్చాడు. మాయన్లు ఎప్పుడూ తమ పట్టణాలను మిగతా నాగరికతల ప్రజల్లా నదులకు దగ్గరగా నిర్మించలేదనే పెద్ద లాజిక్‌ను పట్టేశాడు. అలానే పర్వతాల వద్ద, కొన్ని మైదానాల్లోనూ వారు పట్టణాలను కట్టలేదని విలియమ్‌కు అర్థమైంది. ఈజిప్టు నుంచి మొహెంజోదారో వరకు పురాతన నాగరికతలన్నీ నదుల వద్దే వర్ధిల్లాయి. పర్వతాల దగ్గర, మైదాన ప్రాంతాల్లో పెద్ద పెద్ద పట్టణాలు వెలిశాయి. కానీ మాయన్లు ఎందుకిలా అర్థంపర్థం లేకుండా పట్టణాల నిర్మాణం చేశారనే ప్రశ్న విలియంకు నిద్ర పట్టనివ్వలేదు. వాటి క్రమం ఎందుకిలా ఉందని ఆలోచిస్తుండగా మాయన్లు నక్షత్రాలను కొలుస్తారనే అంశానికీ దీనికీ ఏదో ముడి ఉందని విలియంకు తట్టింది. అంతే ఆకాశంకేసి చూడటం మొదలెట్టాడు. అంతకు ముందు వెలుగులోకి తెచ్చిన మాయన్ల పట్టణాల తీరును ఆకాశంలోని నక్షత్రాల తీరును గమనించాడు.

'కె అక్ చి' అంతు

అందరూ అంతకు ముందు పట్టించుకోని ఈ విషయాన్నే మరింత లోతుగా అధ్యయనం చేశాడు విలియం. మాయన్లు ఆకాశంలోని నక్షత్ర మండలాలను అనుసరించి భూమ్మీద అదే వరసలో లేదా తీరులో పట్టణాలు కట్టారని తేలిపోయింది. నక్షత్ర మండలాల్లోని అత్యంత ప్రకాశవంతమైన నక్షత్రాల స్థానాల్ని అనుసరించి భారీ నగరాల్ని కట్టారని పోల్చి చూసుకున్నాడు. మాయా నాగరికత పరిశోధనలో ఇదో పెద్ద సంచలనం. ప్రస్తుతం గుర్తించిన మొత్తం 88 నక్షత్ర మండలాల్లో ఇరవై మూడింటిని మాయన్లు అనుసరించారని విలియం గుర్తించాడు. వాటిలోని 142 నక్షత్రాల స్థానాలకు మాయన్ల 177 పట్టణాల స్థానాలకు సారూప్యత ఉందనే విషయాన్ని తేల్చాడు. 23వ నక్షత్ర మండలం వద్ద సమాధానం దొరికింది. అందులో మూడు నక్షత్రాలున్నాయి. కానీ వాటి అనుసరించి నిర్మించిన మాయన్ల పట్టణాలు రెండు మాత్రమే వెలుగులోకి వచ్చాయి. అంటే మూడోది మిస్సయ్యింది. దాన్ని ఇప్పటి వరకు ఎవరూ వెలికితీయలేదు. అంతే ఆ మూడోదాన్ని వెతకడం ప్రారంభించేశాడు. గూగుల్ ఎర్త్ మ్యాప్‌లతో పాటు కెనడియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన శాటిలైట్ చిత్రాలను, మాయన్ల నక్షత్ర చార్ట్‌లను పరిశీలించాడు. యుకటాన్ అడవుల్లో పై నుంచి చూస్తూ జాడ గుర్తించడం అసాధ్యమే. ఎందుకంటే అది కనోపీలతో నిండి ఉన్న అటవీ ప్రాంతం. వందల అడుగుల్లో గొడుగు పట్టినట్టుండే భారీ వృక్షాలతో పచ్చని కోటింగ్ వేసినట్టుందా ప్రాంతం. సాధారణంగా చతురస్రాకృతికి ప్రకృతికి లింక్ తక్కువ. మనిషి కలుగుజేసుకుంటేనే ఆ మార్పులకు అవకాశం. ఇలానే విలియం ఆ యుకటాన్ అడవుల్ని శాటిలైట్ చిత్రాల్లో జల్లెడపట్టాడు. అతడే విస్తుపోయేలా సరిగ్గా 23వ నక్షత్ర మండలంలోని మూడో నక్షత్రాన్ని అనుసరించి ఓ చతురస్ర ప్రాంతం అడవుల్లో కనిపించింది. ఇప్పటి వరకు కనిపెట్టిన మాయన్ నగరాల్లో 5వ భారీ నగరమది. ఇదో హైలెట్. ఓ పిరమిడ్ ఆకృతిలో మొత్తం 30 భవనాలున్నట్టు చూచాయగా తెలుస్తోంది. విలియం ఈ విషయాన్ని పంచుకునేసరికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత ఆర్కియాలజిస్టులు, చరిత్రకారులు, పరిశోధకులు, అంతరిక్ష శాస్త్రవేత్తలు సంభ్రమాశ్చర్యాల్లో పడ్డారు. అంత కచ్చితత్వంతో ఉందా లోకేషన్. న్యూ బర్న్స్‌విక్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు అర్మాండ్ లా రోక్కె చిత్రాలను పరిశీలించి వాటిలోని ఓ చిత్రం వీధుల నెట్ వర్క్‌ను చూపిస్తోందని ప్రకటించారు. కేవలం ఈ ఒక్క నగరమనే కాదు మిస్సయిన మిగతా పట్టణాల జాడ విలియం టెక్నిక్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇంత సంచనలాత్మక పరిశోధన కేవలం మూడేళ్లలో పూర్తి చేశాడు విలియం. ఇది మరింత ఆశ్చర్యానికి నెట్టేసింది ఆర్కియాలజీ ప్రపంచాన్ని. 2017లో బ్రెజిల్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ సైన్స్ ఫెయిర్ జర్నల్‌లో విలియం పరిశోధన పత్రాలను ముద్రిస్తారు. ఆ పట్టణాన్ని గుర్తించి దానికి 'కె అక్ చి' (అగ్ని నోరు) అని పేరు పెట్టేశారు. ఓ నిష్ణాత పరిశోధక బృందం యుకటాన్ అడవుల్లో విలియం గుర్తించిన లోకేషన్‌లో తవ్వకాలకు ఏర్పాట్లు చేస్తోంది. పెద్దయ్యాక పెద్ద ఆర్కియాలజిస్ట్ అవుదామనుకున్నాడు విలియం. అతడో ల్యాండ్ మార్క్, టెక్స్ట్ బుక్‌ను ఇచ్చేశాడు మాయన్ల నాగరికత పరిశోధనలో.

- జే

కార్టూన్ పంచ్





హార్ట్ ఎటాక్

చచ్చిపోయిన రెండు బొద్దింకలు నరకంలో కలుసుకున్నాయ్.

మొదటి బొద్దింక: ఎలా చచ్చావ్?.. హిట్టా... లేక చెప్పు దెబ్బా??

రెండవ బొద్దింక: రెండూ కాదురా బాబూ! అమ్మాయిల హాస్టల్ లోకి దూరాను. నన్ను చూసి ఎంత గట్టిగా అరిచారంటే, దెబ్బకు నాకు హార్ట్ ఎటాక్ వచ్చి చచ్చాను

బుక్కు..

భర్త: ఏంటీ...ఈ కూర ఇలా తగలడింది..ఈ రోజు?

భార్య: తాగొచ్చారా?

భర్త: ఏంటే నోరు లేస్తోంది......ఏంటీ నీ ధైర్యం?

భార్య: నాకు ఫేస్ బుక్‌లో 5000 మంది ఫ్రెండ్స్ ఉన్నారు. మీరు నన్ను ఇలా తిట్టారన్న విషయం స్టేటస్ కింద పెట్టానంటే, మిమ్మల్ని కామెంట్స్‌తో కుళ్ళ బొడిచేసి, లైక్స్‌తో లెంపలేసుకొనేలా చేస్తారు..



భర్త: ఏంటమ్మా బంగారం... ఏమైందమ్మా బుజ్జి.. ఇప్పుడు నిన్నేమన్నానని!

ఫోటో

ఆరు సంవత్సరాల అబ్బాయి ఫోటో దిగడానికి స్టూడియోకి వెళ్లాడు. ఫోటో బాగా తీయాలనే ధ్యాసతో ఫోటో గ్రాఫర్ ఇలా చెప్పాడు

ఫోటో గ్రాఫర్: ఇటు చూడమ్మా.. కెమెరానే చూడాలి. ఫ్లాష్ వచ్చినప్పుడు కళ్ళు మూయకూడదు. నా వైపే చూడు కమాన్.....

పిల్లాడు: ఏం కతల్ పడుతున్నావ్? ఫోకస్ సరిగ్గా చెయ్యి. ఐఎస్ఓ 200 కంటే తక్కువ పెట్టు, హై రిజల్యూషన్ పిక్ కావాలి.....

ఫోటోగ్రాఫర్: ఆఆఆఆఆఆ......

మైసూర్ చందనాలు

హాలీవుడ్‌కు కాలిఫోర్నియా, బాలీవుడ్‌కు ముంబై, శాండల్‌వుడ్‌కు కర్నాటక పెట్టింది పేరు. శాండల్‌వుడ్ రాష్ట్ర సినీ పరిశ్రమకే కాక గంధపు చెక్కలకు సైతం వర్తించడమే విశేషం. ఆ వెనువెంటనే మదిలో మెదిలేది మైసూర్ శాండల్ సబ్బు. ఎర్రటి అంచులు, ఆకుపచ్చ తీగలు, సొంపుగా మెలికలు తిరిగిన ఇంగ్లిషు అక్షరాలతో ఆకట్టుకునే సబ్బు పెట్టె తెరవగానే పల్చటి చందనపు పరిమళం నాసికలను చుట్టేస్తుంది. ఆ సుగంధాన్ని పులుముకున్న పవనాలు కాసేపు మనల్ని మైమరపింపచేస్తాయి. భిన్నమైన ఆకారం, విభిన్నమైన పరిమళాలతో పది దశాబ్దాలుగా లక్షలాది కుటుంబాలను ఆకట్టుకుంటోందీ మైసూర్ చందనం సబ్బు.

బాల్యపు కిటికీలను తెరిచి గత స్మృతులను ఒక్కొక్కటిగా గుర్తు చేయడంలో గంధపు చెక్కకీ... ఆ చెట్టు నుంచి తీసిన తైలాలతో తయారు చేసిన మైసూర్ శాండల్ సబ్బుకీ ప్రత్యేక స్థానం వుంది. వేసవి వచ్చిందంటే చాలు గంధపు చెక్క, సానతో ప్రత్యక్షమయ్యేవారు బామ్మలు. సానబట్టి తీసిన గంధాన్ని బుడతల ఒంటికి పులిమి చెమట పొక్కుల నుంచి కాపాడేవారు. చందనంతో తయారైన మైసూర్ శాండల్ సబ్బు కోసం స్నానానికి చిన్నారులు పోటీలు పడేవారు. తరాల తరబడి వాడుతున్న ఈ సబ్బుకు వందేళ్లన్న వార్తను పత్రికల్లో చూసి ఎంతోమంది చిన్ననాటి జ్ఞాపకాలతో ఉక్కిరి బిక్కిరి అయి వుంటారు. నిజానికి ఈ వారం అట్టమీది కథ ఉద్దేశం కూడా అదే. చందనం సబ్బు తయారీ ఆలోచన ఎవరికి ఎలా వచ్చింది? దాన్ని ఎవరు ఆచరణలో పెట్టారు? వంటి విశేషాల సమ్మేళనమే ఈ

సబ్బు తయారీ ఇలా...



కథనం.

మైసూర్ శాండల్ సబ్బు పుట్టిందిలా...

అన్నిటికంటే ముందుగా మనం మైసూర్ వెళ్లాలి. అదీ 1916వ సంవత్సరానికి చేరుకోవాలి. అప్పట్లో కృష్ణరాజ వడయార్ (4) మైసూర్ రాజా. మైసూర్‌లో గంధపు వృక్షాలు విపరీతంగా వుండేవి. దాంతో వాటిని యూరప్ దేశాలకు ఎగుమతి చేసేవారు. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఆ ఎగుమతులకు ఆటంకం ఏర్పడింది. ఏం చేయడమా అన్న ఆలోచనల్లో సతమతమవుతున్న రాజావారికి ... చందనపు తైలంతో చేసిన సబ్బులను బహూకరించారెవరో. దాంతో అప్పటి వరకు తాము ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం లభించినట్టయింది. వెంటనే తన ఆస్థానంలో దివాన్‌గా వున్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య సూచన మేరకు సబ్బు పరిశ్రమ స్థాపించాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా రసాయన శాస్త్రవేత్త జి.శాస్త్రి నాయకత్వాన ఒక కమిషన్ వేశారు. వారు లండన్ వెళ్లి గంధపు చెక్క నుంచి తైలాన్ని తీసే పద్ధతితోపాటు, సబ్బు తయారీ గురించి కూడా తెలుసుకున్నారు. మన దేశం తిరిగి వచ్చిన శాస్త్రి గంధపు తైలాన్ని విజయవంతంగా వెలికి తీయడంతో... శాండల్ ఆయిల్ పరిశ్రమను ప్రారంభించారు. ఆ తర్వాత రెండేళ్లకు గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరీని స్థాపించారు. 1980లో ఈ కంపెనీ కర్నాటక రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కె.ఎస్.డి.ఎల్‌గా (కర్నాటక సోప్స్ అండ్ డిటర్జంట్స్ లిమిటెడ్) ఏర్పడింది. చందనం తైలంతో తయారైన తొలి దేశీయ సబ్బు ఇది. జంతు సంబంధిత పదార్థాలు లేకుండా... పూర్తిగా శాకాహార తైలాలు, పదార్థాలతో చేసిన సబ్బు మైసూర్ శాండల్ సోప్. అరుదైన అపురూపమైన చందనం పరిమళం కారణంగా ఆ సబ్బుకు ఎందరో ఫిదా అయిపోయారు.

చందనంతో అనేకం

కేవలం ఒకటి రెండు ఉత్పత్తులతో మొదలైన కె.ఎస్.డి.ఎల్ ఇటీవల కొత్త ఉత్పత్తులను కూడా ప్రారంభించింది. ఇటీవల నూరేళ్ళ పూర్తయిన సందర్భంగా మైసూర్ శాండల్ సెంటినియల్ సబ్బు, మైసూర్ ఫేస్ ప్యాక్‌ను ప్రారంభించింది. ఇవి రెండూ సహజ సిద్ధమైన చందనం

మైసూర్ స్పెషల్స్

మైసూర్ పేరుతో ప్రసిద్ధికెక్కిన వస్తువులు చాలా వున్నాయి. మైసూర్ పాక్, మైసూర్ బజ్జీ, మైసూర్ దసరా, మైసూర్ దోసె వంటి తినుబండారాల గురించి తెల్సిందే. ఇక మహిళలు మైసూర్ శిల్క్ చీరలను చాలా ఇష్టపడుతుంటారు. నూరేళ్లగా సేవలు అందిస్తున్న ప్రభుత్వ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్. దీన్నే గతంలో మైసూర్ బ్యాంక్ అని పిల్చేవారు. మైసూర్ పాక్ చరిత్ర చాలానే వుంది. నాలుగు తరాల కిందట రాచ కుటుంబపు వంటవాడు మైసూర్ పాక్ చేశాడు. రాజు ఎంతగానో ఖుషీ అయ్యాడు. ఆ నలభీముడి వారసులే 1950లో 'గురు స్వీట్స్' షాప్ పెట్టారు. ఆ దుకాణంలో తయారుచేసే మైసూర్ పాక్‌ని స్థానికులే కాదు.. దూర ప్రాంతాల వారూ ఎంతగానో ఇష్టపడుతుంటారు. 'మైసూర్' ఆ మధ్య 'మైసూరు'గా మారినా మనం పైన చెప్పుకున్న పదార్థాల రుచిలోగానీ, ఆస్వాదించే వారి అభిరుచిలో గానీ ఏమాత్రం మార్పు రాలేదంటే నమ్మండి.

మైసూర్ సిల్క్ చీరలు

మైసూర్ శాండల్ సబ్బు



మైసూర్ పాక్

ఆయిల్‌తో చేసేవే. త్వరలో హ్యాండ్ వాష్, ఫేస్ వాష్‌తో పాటుగా పురుషులు, చిన్నారులను దృష్టిలో పెట్టుకుని మరికొన్ని ఉత్పత్తులను తీసుకురానున్నారు. అయితే స్నానపు సబ్బులు, డిటర్జంట్లతోపాటు... చందనం సబ్బులు, గంధపు తైలం వంటి సౌందర్య సామగ్రిని, అగర్బత్తీలనూ మొదటి నుంచీ అందిస్తోంది. అమెరికా, సింగపూర్, మలేషియా, దక్షిణాఫ్రికా, పశ్చిమ ఆసియా, ఆస్ట్రేలియా, జర్మనీ దేశ ప్రజలకు మైసూర్ శాండల్ ఉత్పత్తులు సుపరిచితాలు.

శరభ...శరభ..

ప్రతి కంపెనీ తన ఉత్పత్తులకు ఒక లోగో తయారు చేసుకుంటుంది. మైసూర్ శాండల్ సబ్బుకూ ఒక లోగో వుంది. పౌరాణిక కథల్లోని జంతువులను పోలిన 'శరభ' శాండల్ లోగో. సింహం శరీరం, ఏనుగు తలతో వుంటుందీ ప్రాణి. శక్తి సామర్థ్యాలకూ, తెలివితేటల కలయికగా దీన్ని రూపొందించారు.

SHARABHA

మిలీనియం అదిరె...

సామాన్యంగా... ఒక సబ్బు ధర రు.20, రు.30, రు.50, మహా అయితే రు.150 వుంటుందనుకుంటాం. మార్కెట్లో అత్యంత ఖరీదైన మైసూర్ శాండల్ సబ్బు వుందని తెలుసా. బరువు 150 గ్రాములు. ధర ... అక్షరాలా రు.

2800. కాకపోతే కేవలం 720 రూపాయలకే ఇస్తున్నారు. రేటు సంగతి అటుంచితే ... ఇంతకీ అందులో ఏముందనట? అన్న అనుమానం రాకమానదు. శ్రీగంధం నూనె, బాదం నూనె, విటమిన్ 'ఇ' తోపాటు 24 సహజ సిద్ధమైన పదార్థాలతో ఈ సబ్బును తయారు చేశారు. పైగా సాధారణ మైసూర్ శాండల్ సబ్బులో కంటే 'మిలీనియం'లో చందనం తైలం ఐదు రెట్లు అధికంగా వుంటుంది. దాంతో రోజంతా చందనపు పరిమళం శరీరాన్ని అంటిపెట్టుకునే వుంటుంది. అందుకే అంత రేటు. అన్నట్టు మైసూర్ శాండల్ సబ్బు పుట్టి వందేళ్లు అయిన సందర్భానికి చిహ్నంగా 'మిలీనియం' సబ్బును తయారుచేశారు. ఈ నూతన ఆవిష్కరణకు స్ఫూర్తినిచ్చింది మాత్రం ఓ ఫ్రెంచి కంపెనీ. 'హెర్మ్స్' కంపెనీ ఖరీదైన విలాసవంతమైన సబ్బుల తయారీలో, అమ్మకంలో మంచి దిట్ట. ఆ స్ఫూర్తితో తయారు చేసినదే 'మైసూర్ మిలీనియం' సబ్బు. ఫైవ్ స్టార్ హోటళ్లు, బ్యూటీ పార్లర్లలో చక్కటి డిమాండ్ సంపాదించుకుంది.

చందనం కొరత

కర్నాటక రాష్ట్రం గంధం చెక్కలకు పెట్టింది పేరు. అలాంటిది ఇప్పుడు ఆ సుగంధ పరిమళాలను కోల్పోతోంది. గంధపు చెక్కల ఉత్పత్తి బాగా పడిపోవడంతో ఆ ప్రభావం మైసూర్ శాండల్ సబ్బు, తైలం పరిశ్రమ మీద పడుతోంది. శివమొగ్గ, మైసూరులో గంధపు తైలాల ఫ్యాక్టరీలున్నాయి. చందనం కొరత కారణంగా శివమొగ్గలోని పరిశ్రమ కొన్ని దశాబ్దాల కిందటే మూతపడగా, మైసూర్ యూనిట్‌లో కేవలం 17 టన్నుల గంధపు చెక్కల నిల్వలే వున్నాయి. దాంతో గంధపు మొక్కల పెంపకానికి సంబంధించి కె.ఎస్.డి.ఎల్ కర్నాటకలోని 461 మంది రైతులతో ఒక ఒప్పందం చేసుకుంది. కస్టగీ, చిత్రదుర్గ, శివమొగ్గ, తుమకూరు ప్రాంతాలకు చెందిన రైతులు గంధపు మొక్కల పెంపకం మొదలెట్టినప్పటికీ అది చేతికందేసరికి పదేళ్లు పడుతుంది. ఇలా వుండగా సబ్బుల ఉత్పత్తికి ప్రతి నెలా 200 కేజీల గంధపు నూనె అవసరం. దాంతో ప్రభుత్వం ప్రయివేటు వ్యక్తుల నుంచి కూడా సేకరణ ప్రారంభించింది. ఉదాహరణకు జయనగర్ వాసి ఒకరు తన పెరట్లో పెంచుకున్న రెండు గంధపు వృక్షాలను రు.29 లక్షల రూపాయలకు విక్రయించారు. 1950ల్లో కర్నాటకలో 40,000కు పైగా ఎకరాల సాగు వుండేది. అది ఇవాళ 3,000 హెక్టార్లకు పడిపోయింది. పరిశ్రమ అవసరాల్లో కేవలం 30 శాతం గంధపు చెక్కను మాత్రమే రాష్ట్రం సరఫరా చేస్తుండగా, తతిమ్మా 70 శాతం చెక్క పొరుగునున్న తమిళనాడు, కేరళ నుంచి వస్తోంది. ప్రయివేటుగా గంధపు చెక్కల సాగును ప్రభుత్వం ప్రోత్సహించకపోవడం కూడా కొరతకు కారణం. గంధపు చెక్కల దొంగతనం, అక్రమ ఎగుమతులు సైతం సమస్య తీవ్రతను పెంచుతున్నాయి. ఇతర దేశాల నుంచి చందనాన్ని దిగుమతి చేసుకున్నప్పటికీ ప్రయోజనం అనుకున్న రీతిలో వుండడం లేదు. గంధపు చెక్కల ఉత్పత్తికి ప్రసిద్ధి గాంచిన ఆస్ట్రేలియా నుంచి 2002లో 100 టన్నుల చెక్కను దిగుమతి చేసుకున్నప్పటికీ ఫలితం పెద్దగా రాలేదు. స్థానిక చెక్క నుంచి వచ్చే దాని కంటే ఆ దేశం నుంచి దిగుమతి చేసుకున్న గంధపు చెక్క నుంచి చందనం తైలం చాలా తక్కువ పరిమాణంలో వచ్చింది. పైగా నాణ్యత నాసిగా వుంది. దక్షిణ భారత దేశపు టన్ను గంధపు చెక్కల నుంచి 60 కేజీల చందనం

కృష్ణరాజ వడయార్


మోక్షగుండం విశ్వేశ్వరయ్య

జి. శాస్త్రి

సబ్బు కథ

ఒంటిని శుభ్రం చేసుకోవడానికి, సౌందర్య పోషణకు సబ్బును వాడుతుంటాం. నురగలు కక్కే సబ్బుకూ చాలా చరిత్ర వుంది. నిజానికి మన దేశంలో ఒకప్పుడు సబ్బుల వాడకం చాలా తక్కువ. పాశ్చాత్య వలస పాలకుల ద్వారానే ఇవి మనకు పరిచయమయ్యాయి. అలాగని సబ్బు ఆధునిక ఆవిష్కరణ కాదు. క్రీపూ 2,700 నాటిది. ఆ కాలంలో బాబిలోనియన్లు బట్టలు ఉతికేందుకు ఒక విధమైన సబ్బును తయారు చేసుకునేవారు. చెక్క నుంచి వచ్చిన బూడిద, జంతువుల కొవ్వు పదార్థాలను కలిపి 'సోప్'ని చేశారు. ప్రాచీన రోమ్‌లో స్నానం చేయడానికి సువాసనలు వెదజల్లే నూనెలను ఉపయోగించేవారు. నూనెలను ముద్దగా చేయడం వల్ల దీన్ని 'సాపో' అని పిల్చేవారు. ఇటు రోమన్లు...అటు బాబిలోనియన్లు జంతువుల కొవ్వుకు... కొన్ని రకాల ఔషధ వృక్షాల బూడిదను కలుపుకొని స్నానం చేసేవారు. రోమన్ల దృష్టిలో 'సాపో' అంటే 'జంతువుల త్యాగ ఫలం' అని అర్థం. నీటిలో కొవ్వు పదార్థాలు కరిగిపోవడం... వృక్షాల బూడిద కొట్టుకుపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాల్సి వచ్చింది. అదో 'సోప్' తయారీకి బాటలు వేసింది. క్రీ.శ 13వ శతాబ్దంలో అరబ్బులు ఆలివ్ ఆయిల్‌ను బూడిదతో కలిపి మొట్టమొదటి సోప్‌ను తయారుచేశారు. ఆ కాలంలో సోప్ అతి ఖరీదైన వ్యవహారం. ఈజిప్షియన్లు సైతం క్రీపూ 1500 ప్రాంతంలో క్షార పదార్థాలు, శాకాహార నూనెలు, జంతువుల కొవ్వులు ఉపయోగించి సబ్బు లాంటి పదార్థాన్ని తయారుచేసేవారు. అప్పట్లో చైనా వారు కూడా సబ్బుల తయారీలో నూనెలు, కొవ్వులు, క్షారాలతో పాటు మూలికలను వాడేవారు. క్రీ.శ 18వ శతాబ్దం వరకూ ధనికుల విలాస వస్తువుగా వున్న 'సోప్' .... పారిశ్రామిక విప్లవం తర్వాత 19వ శతాబ్దంలో పెద్ద సంఖ్యలో సబ్బుల పరిశ్రమలు ఏర్పడడంతో సామాన్యులకూ అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి రకరకాల రంగులు, ఆకారాలు, పరిమళాలతో ఆకర్షణీయమైన ప్యాకింగులతో సబ్బులు మార్కెట్లకు చేరాయి.



తైలం వస్తుంది. అదే ఆస్ట్రేలియా గంధపు చెక్కల నుంచి అతి కష్టంమీద 15-20 కేజీల చమురు వస్తుంది. భద్రతా సమస్యల కారణంగా గంధపు మొక్కల సాగుకు రైతులు పెద్దగా మొగ్గు చూపడం లేదు. దాంతో కె.స్.డి.ఎల్. చొరవగా రైతులను ప్రోత్సహిస్తోంది. గత రెండేళ్లలో నాలుగు లక్షల గంధపు మొక్కలను వారికి పంపిణీ చేసింది. ప్రస్తుతం 15 సంవత్సరాల వయసున్న గంధపు వృక్షం రు.2.5 లక్షల రూపాయల ధర పలుకుతోంది.

ప్రకటనల ప్రభావం

2006లో స్టార్ క్రికెటర్ ధోనీ మైసూర్ శాండల్ సబ్బుకు బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేశాడు. ముగ్ధ గాడ్సే, దియా మీర్జా వంటి తారలు కూడా సబ్బు అమ్మకాలకు తమ వంతు కృషి చేశారు. వాణిజ్య ప్రకటనలకు చేసే వేల కోట్ల రూపాయలు ఖర్చులో చేసే కార్పొరేట్ కంపెనీలకు కె.ఎస్.డి.ఎల్‌కు పొంతనే లేదు. హిందూస్థాన్ యూనిలీవర్ కంపెనీ ఏడాదికి ప్రకటనల కోసం రు. 2,700 కోట్ల రూపాయలు వెచ్చిస్తుండగా కె.ఎస్.డి.ఎల్. కేవలం రు. 5 కోట్లు మాత్రమే ఖర్చు పెడుతోంది. దీని ప్రభావం మైసూర్ శాండల్ సబ్బు అమ్మకాల మీద పడే అవకాశం ఎంతైనా వుంది మరి!

మొత్తంగా చూస్తే... వందేళ్ల కిందట మార్కెట్లోకి వచ్చిన మైసూర్ శాండల్ సబ్బు క్లాస్‌నే కాదు. మాస్‌నీ ఆకట్టుకుంటోంది. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం నడుపుతున్న కె.స్.డి.ఎల్. ఏడాదికి 40-50 కోట్ల రూపాయల స్థిరమైన లాభాలతో ముందుకు పోతోంది. కార్పొరేట్ భారీ పెట్టుబడులు, హంగులు, తళుకుబెళుకు ప్రకటనల మధ్య కూడా ఒక ప్రభుత్వ సబ్బు శతాబ్ద కాలంగా వినియోగదారుల మనసు దోచుకుంటోందీ అంటే... ఆ గొప్పతనమంతా చందనం పరిమళానిదే. కాదంటారా!

- స్నేహ డెస్క్

వింత లోకం

సోలార్ కిడ్స్

సూర్యకిరణాలు పడగానే విచ్చుకునే పొద్దుతిరుగుడు పువ్వు (సన్ ఫ్లవర్) గురించి వినేఉంటారు. సూర్యుడు ఏ దిశలో ఉంటే అటు ఈ పువ్వు తిరుగుతుంది. అచ్చు ఇలాంటి లక్షణాలు కలిగున్న ఇద్దరు పిల్లలున్నారుంటే నమ్ముతారా? సోహేల్ అహ్మద్(13), అబ్దుల్ రషీద్ (9)లది పాకిస్తాన్‌లోని ఇస్తాంబుల్ పట్టణం. సూర్యుడి తొలి కిరణాలతోటే ఈ ఇద్దరు అన్నదమ్ముల రోజు మొదలవుతుంది. విచిత్రం ఏంటంటే పగలంతా హుషారుగా కేరింతలు కొట్టే వీరిద్దరూ పొద్దు పొడుస్తున్న కొద్దీ బలహీన పడుతుంటారు. ఇక రాత్రి వేళ ఏ కదలిక లేకుండా అచేతనంగా ఉండిపోతారు. కొన్ని సార్లు రాత్రిళ్లు పక్షవాతానికి కూడా గురయ్యారు. ఈ చిన్నారుల పరిస్థితికి కారణాలు డాక్టర్లకి కూడా అంతుపట్టడంలేదు. కాంతికి దూరంగా ఒక చీకటి గదిలో ఉంచి వీళ్లపై చేసిన ప్రయోగాలు కూడా ఏ ఫలితాన్ని ఇవ్వలేదు. గడియారంలో ముల్లు మారే కొద్దీ వీరిద్దరి శక్తిలో చోటుచేసుకుంటున్న మార్పులు అక్కడి వారందరి ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సూర్యుడి వెలుగును బట్టీ వీళ్ల శక్తిలోనూ మార్పులొస్తుండటంతో ఆ గ్రామంలో అందరూ వీళ్లని సోలార్ కిడ్స్‌గా పిలుస్తున్నారు. ఇంతకీ ఈ అంతుబట్టని లక్షణాల చిక్కు విప్పేందుకు పరిశోధకులు పని ప్రారంభించేశారు.

ఈ టీ బంగారం కాను

ఒక పాట్ టీ పదివేల డాలర్లు (6లక్షలు) అంటే నమ్ముతారా. పురాతనమైన తేయాకు 'దా హాంగ్ పావ్' ఖరీదిది. ప్రపంచంలోనే అతి అరుదుగా లభించే టీ ఇదే కావడంతో ఈ తేయాకుల్ని కొనేందుకు వేలు గుమ్మరిస్తారు. వీటి లభ్యత కష్టమవడంతో వీటి ఖరీదు బంగారం కన్నా ఎక్కువగా పలుకుతోందంటున్నారు చైనాలోని టీ ఎక్స్‌పర్ట్‌లు. ప్రత్యేక లక్షణాలున్న ఈ టీ పంటపై అక్కడి ప్రజల నమ్మకాలు ముడిపడి ఉన్నాయి. ప్రతి యేటా వసంతకాలంలో జరిపే ఒక పండుగలో భాగంగా అక్కడి ప్రజలు కొండల్లో పండే ఈ తేయాకుల కొత్త మొలకల కోసం ప్రార్థిస్తుంటారు. మేకపాలతో దా హాంగ్ పావ్ తేయాకు మరింతగా చిగురిస్తుందనేది వారి నమ్మకం. అరుదుగా లభించే ఈ రకం తేయాకు వైద్య పరమైన లక్షణాలు కలిగురాదనేది వీళ్ల నమ్మకం. ఒకప్పటి మింగ్ చక్రవర్తి తల్లి అనారోగ్యంతో ఉన్నప్పుడు ఈ ఆకుల్ని ఉపయోగించడం ద్వారా ఉపశమనం లభించింది. అప్పుడు వాటిని గుర్తించేందుకు వీలుగా ఆ చక్రవర్తి వాటి చుట్టూ ఎర్రతాళ్లను కట్టించాడనే ఒక కథ అక్కడ ప్రచారంలో ఉంది. చైనాలోని ఉయి కొండల్లో ఇప్పటి కీ ఆరు దా హాంగ్ పావ్ ఆనవాళ్లు లభించాయి. 1890లో బ్రిటిష్ వృక్ష శాస్త్రవేత్త ఈ మొక్కలను పరిశీలించి వీటిని వివిధ ప్రదేశాలకు అందించే ప్రయత్నం చేశాడు. ఎన్నో ప్రయోగాలు విఫలమైనా దా హాంగ్ పావ్ విత్తనాలను భారత్‌లో పండే తేయాకులతో కలిపి సాగు చేయడంతో ఇక్కడ కూడా వీటిని సాగుచేస్తున్న వారు ఏడాదికి వేల కోట్లు గడిస్తున్నారు.



నోటితో హెయిర్ కట్

హెయిర్ కట్‌లో ఉండే రకరకాల స్టైల్స్‌తో పాటు జుట్టుని కత్తిరించే పద్ధతు ల్లోనూ కొందరు విలక్షణత ప్రదర్శి స్తుంటారు. సమురాయ్ యుద్ధకత్తులు, లోహాలతో తయారైన వేడి వేడి ఇనుప పరికరాలతో లేదా కళ్లకు గంతలు కట్టుకునో క్షవరం చేస్తారు. వారిణాసికి చెందిన అన్సర్ అహ్మద్ మాత్రం కత్తెరని నోటితో పట్టుకుని చెకచెకా హెయిర్ కట్ చేసేస్తుంటాడు. చిన్నతనం నుంచి అన్సర్ ఈ వృత్తిని పాత పద్ధతుల్లోనే కొనసాగిస్తున్నా తన చేతికి పెద్ద గాయం అవడంతో ప్రత్యామ్నాయంపై దృష్టి పెట్టాల్సొచ్చింది. చేయి అసలు సహకరించకపోవడంతో ఇక నోటితో కత్తెర పట్టుకుని పనిచేయడం మొదలు పెట్టాడు అన్సర్. మూడేళ్ల పాటు పట్టుదలతో ప్రయత్నించడంతో ఇప్పుడతనికి ఆ పని ఎంతో తేలికైపోయింది. విభిన్న హెయిర్ స్టైల్స్‌నీ ఇప్పుడు 20-30 నిమిషాల్లోపే పూర్తి చేస్తుండటంతో కస్టమర్స్ కూడా పెరిగారు. మీడియా ఫోకస్ పెరగడంతో నోటితో కత్తెర పట్టుకుని ఆపకుండా 25 గంటలపాటు హెయిర్ కటింగ్ చేసి గిన్నీస్ రికార్డులకెక్కేందుకు ప్రయత్నించాడు.

తినే బెలూన్లు

పార్టీలు, విందు వినోదాల్లో బెలూన్‌తో ఇల్లంతా డెకరేట్ చేసేస్తుంటారు. రెస్టా రెంట్లలో కూడా కొన్ని ప్రత్యేక సందర్భాల్లో బెలూన్ డెకరేషన్ కనిపిస్తుంది. కానీ షికాగోలోని ఓ రెస్టారెంట్‌లో హీలియ మ్ బెలూన్‌లను అలంకరించేందుకు కాదు తినటానికి తయారు చేస్తున్నారు. మిషెలిన్ త్రి స్టార్ రెస్టారెంట్ హెడ్ చెఫ్ వీటి రూపకర్త. యాపిల్ టాఫి బేస్‌తో వీటిని తయారు చేస్తారు. హీలియమ్ ట్యాంక్‌కి అమర్చిన ఒక ట్యూబ్ ద్వారా ఈ పదార్థంలోకి గాలి చొప్పించి వీటిని పెద్ద బూరల రూపంలోకి మారుస్తారు. దీన్ని నిర్జలీకరణ ద్వారా తయారుచేసిన ఒక తీగలాంటి పదార్థంతో బూర పైభాగంలో గట్టిగా కడతారు. తర్వాత ఆకుపచ్చ రంగు చక్కెర పొడిని దీనిపై చల్లి కొద్దిగా చల్లారాక ఆర్డర్ చేసిన వారి టేబుల్స్ వద్దకి చేరుస్తారు.







ప్లాస్టిక్ బాటిల్ కూలర్లు

బంగ్లాదేశ్‌లోని దౌలాద్దియా, రాజ్‌బరి గ్రామాలు వేసవి వచ్చిందంటే కుంపటిలా సెగలు కక్కుతుంటాయి. పేదలు ఎక్కువగా నివసించే ఈ గ్రామాల్లో విద్యుత్ కోత సమస్యతో పాటు అక్కడ రేకుల ఇళ్లు కూడా కారణమే. దాదాపు అన్ని ఇళ్లు కూడా ఇనుప రేకులవే. అంతే పైన భానుడి భగభగలకు అవి రారెత్తి ఇంటి లోపల కొలిమిలా అనిపిస్తుంది. దీనికి పరిష్కారంగా గ్రామీణ్ ఇంటెల్ సామాజిక వ్యాపార సంస్థ, గ్రే ఢాకా ఓ చక్కటి ఉపాయాన్ని ఆలోచించాయి. ఓ సారి మీరు నోటితో గాలి వదలండి కాస్త వెచ్చగా శ్వాస తగులుతోంది కదా. అదే పెదాల్ని బిగపట్టి సన్నగా వదలండి కాస్త చల్లగా అనిపిస్తుంది కదూ. ఇదే టెక్నిక్‌ను ఇళ్ల వెంటిలేషన్‌కు ఉపయోగించేశాయవి.అది కూడా వాడి పారేసిన ప్లాస్టిక్ బాటిళ్లను ఉపయోగించి. ప్లాస్టిక్ బాటిళ్ల కింది భాగాన్ని కోసి వాటి మూతి భాగాన్ని ఓ చెక్కముక్కకో, అట్టముక్క ఫ్రేములకో గ్రిడ్ల రూపంలో అమర్చి వాటిని కిటికీలు ఇతర గాలి ఆడే మార్గాల్లో అడ్డు పెట్టారు. ప్లాస్టిక్ బాటిళ్ల వెనుక భాగం వెడల్పాటిగా ఉండటం వల్ల ఎక్కువ గాలి పోగవుతుంది. ఆ తర్వాత అది లోనికి వచ్చేందుకు బాటిల్ మూతి గుండా రావాలి. అంటే గాలి నొక్కుకుపోతుందన్న మాట. అలా జెట్‌లా వచ్చే గాలి చల్లగా ఉంటుంది.అలా ఇంటి లోపల చల్లబడుతుంది. ఈ ఎకో కూలింగ్ వ్యవస్థ ఊహించనంత మార్పు తెచ్చింది. సాధారణంగా ఇళ్లలో 43-46 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదయ్యేవి. ఇవి ఏర్పాటు చేశాక 37 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు ఉష్ణోగ్రత పడిపోయింది. అంటే దాదాపు 6-10 డిగ్రీల సెంటీగ్రేడ్ తగ్గిందన్నమాట. ఖర్చు లేని ఈ కూలింగ్ వ్యవస్థ ఆ ఊళ్లలో పెద్ద మార్పే తెచ్చిపెట్టింది. ఎండ దెబ్బ మరణాలే కాదు, ఆస్పత్రుల పాలై ఆర్థికంగా కుంగిపోతున్న పేద కుటుంబాలవి. అలాంటిది ఇప్పుడు హాయిగా వేసవి రోజులను గడుపుతున్నారు. వీటిని మిగతా బంగ్లాదేశ్ గ్రామాల్లో కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

నీల్ఫామరీ, పటూరియా, మొదొన్‌హతి, ఖాలేయ గ్రామాల్లోని ఇళ్లకు వీటిని అమర్చారు. వీరి ఆవిష్కరణ పేదలందరికీ ఉపయోగపడాలనే ఆలోచనతో దీనికి ఎటువంటి కాపీరైట్లు, పేటెంట్లు తీసుకోలేదు. భారత్, శ్రీలంక, పాకిస్థాన్‌తోపాటు ఆఫ్రికా ఇతర దేశాల్లోని ప్రజలందరూ వినియోగించుకునేలా వీటి తయారీ పద్ధతిని ఆన్‌లైన్‌లో ఉంచారు. 'హౌ టూ మేక్ గైడ్' ద్వారా తేలిగ్గా అర్థమయ్యేలా తయారీ విధానాన్ని స్టెప్-బై-స్టెప్ బొమ్మల రూపంలోను అందించారు. దీనికి సంబంధించిన వీడియోలను యూ-ట్యూబ్‌లోను పెట్టారు. ప్లాస్టిక్ బాటిళ్లే కాదు అట్ట ఫ్రేమ్‌ల్ని కూడా రీసైకిల్ చేసిన పదార్థాలతోనే ఉపయోగిస్తే మంచిదని కోరుతున్నారు. ఇలా ఓ వైపు ప్లాస్టిక్ కాలుష్యం తగ్గడమే కాక మరో వైపు పేదల వేసవి కష్టాలకు కాస్తైనా చెక్ పెట్టినట్లే.

•••

ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్లాస్టిక్‌తో తయారుచేసిన వస్తువులే కనిపిస్తున్నాయి. మంచి నీటిని కూడా కొనుక్కునే పరిస్థితులు తలెత్తడంతో ప్లాస్టిక్ వాడకం మరింతగా పెరిగిపోయింది. వివిధ రకాల పానీయాల కోసం వేల సంఖ్యలో ప్లాస్టిక్ బాటిళ్ల ఉత్పత్తి జరుగుతుండడంతో వాటి వ్యర్థాలు కూడా పెరిగిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ బాటిళ్ల వ్యర్థాల సంఖ్య నిమిషానికి 22 వేలుగా నమోదయ్యాయంటే పర్యావరణంపై వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చు. గుట్టలు గుట్టలుగా పేరుకు పోతున్న ప్లాస్టిక్ బాటిళ్ల వ్యర్థాలను ఏం చేయాలో తెలీక ప్రత్యామ్నాయాల వేటలో పర్యావరణవేత్తలు తలమునకలౌతున్నారు. టన్నుల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ బాటిళ్లను ఏం చేయాలనేది చాలా మందికి అర్థం కాని ప్రశ్న. ఓ వ్యక్తి ప్లాస్టిక్ బాటిళ్లతో గ్రామాన్నే కట్టేశాడు. మరొకరేమో వేసవి తాపాన్ని తీర్చే ప్లాస్టిక్ బాటిల్ కూలర్‌లను రూపొందించారు.

ప్లాస్టిక్ గృహాల గ్రామం

పనికిరావని పడేసే వాటర్ బాటిల్స్‌ని సేకరించి వాటితోనే ఓ గ్రామాన్ని కట్టి చూపించాడు రాబర్ట్ బెజు. పర్యావరణాన్ని కాపాడుకోవడం తన బాధ్యతగా భావించే రాబర్ట్ పర్యావరణ పరిరక్షణ ప్రాజెక్టులను, అవగాహన సదస్సులను నిర్వహిస్తుండేవాడు. ఆ సదస్సుల్లో భాగంగా కెనడా నుంచి ఎన్నో ఏళ్ల క్రితమే పనామాలోని బొకాస్ డెల్ టొరొస్ ప్రాంతానికి వచ్చాడు. 2012లో తాను నిర్వహించిన రీసైక్లింగ్ కార్యక్రమంలో భాగంగా వేల సంఖ్యలో ప్లాస్టిక్ బాటిళ్లని పోగుచేశాడు. ఊళ్లో పనికి రాని బాటిల్స్ అన్నిటిని సేకరించడం తేలిగ్గా పూర్తిచేసినా వాటితో గ్రామస్తులకి ఉపయోడపడేలా ఏం చేయాలనే ప్రశ్న అతణ్ని వేధించేది. వాటితో ఇళ్లు కట్టాలనుకున్నాడు రాబర్ట్. టొరొస్‌లోని



ఐలా కొలన్‌లో ప్లాస్టిక్ బాటిళ్లతో ఇంటి నిర్మాణాల్ని ప్రారంభించాడు. ముందుగా ఇంటి గోడల కోసం రెబార్, స్టీల్‌ని ఉపయోగించి తయారుచేసిన మెష్‌లని అమరుస్తారు. వాటిలో పనికిరాని ప్లాస్టిక్ బాటిల్స్‌ని వేసి కాంక్రీట్ గోడల నిర్మాణ పద్ధతిలో వాటిని నిర్మిస్తారు. కరెంటు వైర్లు, తాగునీటి పైపులను కూడా ప్లాస్టిక్ బాటిల్స్ ఉంచిన మెష్‌లోనే ఉంచుతారు. ఫ్రేమ్ పూర్తయ్యాక ఆ ప్లాస్టిక్ గోడలకు కాంక్రీట్‌తో పూత పూస్తారు. ఇక అవి సాధారణ ఇళ్లలానే కనిపిస్తాయి.

చదివితే ఇ

ఇది దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగాను ఉన్నత విద్యాస
విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన కాలేజీల్లో, విశ్వవిద్యాలయాల్లో సీ
తదితర ప్రోగ్రాముల్లో బిజీబిజీగా ఉంటారు. ఒక్కొక్క ఎంట్రన్స్
కెరీర్‌కు బాట వేసుకోవాలని. ఎంత శ్రమించినా కొన్ని విద్యాల
కాదు మరెన్నో అంశాల్లో ఉత్తమ ఫలితాలు వస్తేనే కానీ ఈ
అత్యంత కష్టమైన, క్లిష్టమైన ప్రవేశాలున్న కొన్ని విద్యానిలయా



హార్వార్డ్‌లోనే హార్డ్

ప్రపంచంలోనే అత్యంత క్లిష్టమైన కష్టమైన ప్రవేశాలున్న విద్యాలయాల్లో హార్వార్డ్ విశ్వవిద్యాలయం పేరే ముందుగా వినిపిస్తుంది. 1636లో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం కేంబ్రిడ్జి, బోస్టన్, మసాచుసెట్స్‌లో ప్రాంగణాలున్నాయి. 20 వేల మంది విద్యార్థులు చదివే ఈ విద్యాసంస్థలో ప్రవేశం లాటరీ కొట్టడం కన్నా కష్టం. కేవలం 6 శాతం ఆసెప్టన్స్ రేట్ ఉన్న దీనిలో చదవడమనేది ఓ కల. ఆ కలను నిజం చేసుకునేందుకు విద్యార్థులు ఎంతో శ్రమిస్తారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా హార్వార్డ్ మేధావులు 3,60,000 మంది ఉన్నారు.



ఎంఐటీ మేనియా

ఏ శాస్త్ర సాంకేతిక అంశంలోనైనా ఓ విశ్వవిద్యాలయం ఆవిష్కరణ సంచలనం సృష్టించిందని వార్తలొస్తే అందరూ తొలుత అది ఎంఐటీ అని ఫిక్సయిపోతారు. అంత అడ్వాన్స్‌డ్‌గా ఉంటుందీ విద్యాసంస్థ. విద్యార్థులు, ప్రొఫెసర్లు జట్లుగా ఏర్పడి సరికొత్త ఆవిష్కరణలకు అంకితమవుతారు. ఇక్కడి బోధనా విధానంలో ఇదే మైలురాయి. ఇక్కడ విద్యార్థుల కలయికలా కాక భావితరపు శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల మేధో మథనంలా క్యాంపస్ కనిపిస్తుంది. మసాచ్యుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ)లో ఎటువంటి కోటాలు ఉండవు. పూర్వ విద్యార్థులతో సంబంధాలున్నా కూడా సీటు కష్టమే. ఒక్కో దరఖాస్తును ప్రత్యేకంగా పరిశీలిస్తారు. అకడెమిక్‌గా టాపర్లయితేనే సరిపోదు ఎంఐటీ నిర్దేశించిన మిషన్‌కు చెందిన అనేక విషయాల్లో సత్తా చాటాల్సి ఉంటుంది. దీని ఆసప్టెన్స్ రేట్ 9 శాతం. శాట్‌లో గణితంలో పరిపూర్ణంగా మార్కులుండాలి.

ఆసప్టెన్స్ రేటు = ఎంపిక చేసినవారి సంఖ్య / దరఖాస్తుదారుల మొత్తం సంఖ్య

కాల్‌టెక్ క్లిష్టమే

సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో అత్యంత క్లిష్టమైన పరిశోధనలు సాగించే విశ్వవిద్యాలయాల్లో కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ టాప్ లిస్టులో ఉంటుంది. 124 ఎకరాల్లో విస్తరించి ఉండే ఈ విద్యాలయ సముదాయంలో అనేక అత్యాధునాతన పరిశోధనాలయాలు ఉంటాయి. ఓ ఇంజినీరింగ్ విద్యార్థి అతిపెద్ద కలయేమన్నా ఉందంటే అది కాల్‌టెక్‌లో ప్రవేశం పొందడమే. అత్యంత క్లిష్టమైన ఇంజినీరింగ్ సమస్యలకు ఇక్కడ పరిష్కారాలు కనుగొంటుంటారు. ప్రపంచ భవితవ్యాన్ని మార్చేసే ఆవిష్కరణలు చేసిన శాస్త్రవేత్తల్లో కాల్‌టెక్ అలూమ్నీలెందరో. దీని ఆసప్టెన్స్ రేట్ కూడా ఎంఐటీలా 9 శాతమే.

సిలికాన్ లింక్



సిలికాన్ వేలీకి స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధం చాలా ఎక్కువ. ఇక్కడి విద్యార్థులు తర్వాత ఎంట్రెప్రెన్యూర్‌లుగా గొప్ప విజయాల్ని సాధించారు. చాలా మంది కూడా అదే దోవ పడతారు. అందుకే స్టాన్‌ఫోర్డ్‌లో
చదువుతుంటే తర్వాత ఎందులో
ఎలాంటి సంస్థలు నడుపుతారనే
పాలో ఆల్టోలో ఉన్న దీని ప్రాంగ
ఇంజినీరింగ్ వరకు ఎన్నో విస్తృ
ఏకంగా 8180 ఎకరాల్లో ఉండే
ఇక్కడి బోధనావేత్తలే. 21 మంది
విద్యార్థులకు పాఠాలు బోధిస్తారు
మంది ఫ్యాకల్టీ ఉంటారు. అంటే
బోధకుడి చొప్పున. అందుకే ఇక
ఇక్కడి ఆసప్టెన్స్ రేట్ హార్వార్డ్‌లా

మన

ఐఐటీల్లో ప్రవేశానికి లక్షల మంది పోటీ పడతారు. అలాంటి ఐఐటీల్లోను ఢిల్లీ క్యాంపస్ ప్రత్యేకమైంది. ఇక్కడి ఆసప్టెన్స్ రేట్ కేవలం 2.4 శాతమే. 320 ఎకరాల్లో విస్తరించిన ఈ విద్యా నిలయం పక్కనే
జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యా
నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన
విద్యాసంస్థ కూడా సరిహద్దున
ఎగ్జామినేషన్ (జేఈఈ) ద్వారా
మార్కులు తెచ్చుకుంటేనే ఈ కా

...క్కడే చదవాలి

(అదీ సీటొస్తేం..!)

...సంస్థల్లో ప్రవేశాల కోలాహల కాలం. లక్షలాది మంది ...ట్లు దక్కించుకునేందుకు ప్రవేశ పరీక్షలు, ఇంటర్వ్యూలు ... ఒక్కొక్క భవిత నిధే. అత్యుత్తమ విద్యనందుకుని అద్భుతమైన ...యాల్లో అడుగుపెట్టే అవకాశం అట్టే రాదు. అకడెమిక్‌గానే ...న్నత విద్యాధామాల్లో ప్రవేశం కలుగుతుంది. ప్రపంచంలో ...ల గురించి కొన్ని వివరాలు...

...ఉద్యోగం చేస్తారనే మాట కన్నా ...ప్రశ్న ఎదురవుతుంది విద్యార్థులకు. ...ంలో హ్యుమానిటీస్ నుంచి ...మైన అంశాల్లో బోధన ఉంటుంది. ఈ విశ్వవిద్యాలయం అస్సెట్‌లు ... నోబెల్ అవార్డు గ్రహీతలు ఇక్కడ ... వీరితో కలసి మొత్తం 2118 ... నలుగురు విద్యార్థులకు ఓ ... విద్యా నాణ్యత ఎక్కువ. అందుకే ... 6 శాతం మాత్రమే ఉంటుంది.

...నెం.1

...లయం కాంప్లెక్స్ ఉంటుంది. ...ల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ...ఉంటుంది. జాయింట్ ఎంట్రన్స్ ...ప్రవేశ పరీక్షకు హాజరైనా అత్యధిక ...క్యాంపస్‌లో చదవగలిగేది.

యేల్ యేలోయమ్మ



యేల్ విశ్వవిద్యాలయంలో యేల్ కాలేజ్ ఆఫ్ అండర్‌గ్రాడ్యుయేట్స్, ది గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఇలా ఒక్కో ప్రోగ్రామ్‌కు, విద్యాసంస్థకు ఒక్కో ప్రవేశ తీరు ఉంటుంది. ఇక్కడి లైబ్రరీలు, మ్యూజియమ్‌లకు ఎంతో విశిష్టత ఉంది. 11,250 మంది విద్యార్థులు చదివే యేల్‌లో ఆసెప్టెన్స్ రేట్ 7 శాతమే.

ప్రిన్స్‌టన్ రాజు



న్యూజెర్సీలో ఉండే ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయానికి అకడెమిక్ ఎక్స్‌లెన్స్‌గా అంతర్జాతీయ గుర్తింపు ఉంది. స్కాలర్‌షిప్ చదువులకు ఇదే పెద్ద దిక్కు. కాలేజీలో చేరిన తొలి రోజు నుంచే వ్యక్తిగత వికాసానికి అనేక సదవకాశాలను కల్పిస్తుంది. సుమారు 850 మంది ఫుల్ టైమ్ బోధకులో చాలా మంది ఆయా రంగాల్లో నేతలు. మొత్తం 5200 మంది అండర్‌గ్రాడ్యుయేట్లకు, 2600 మంది గ్రాడ్యుయేట్లకు వీరు విద్యనందిస్తారు. దీని ఆసెప్టెన్స్ రేట్ 7 శాతమే.

చైనా (పె)కింగ్

బీజింగ్ సబర్బన్‌లోని హైదాన్ జిల్లాలో ఉన్న పెకింగ్ విశ్వవిద్యాలయంలో కూడా ప్రవేశం చాలా కష్టం. 274 ఎకరాల్లో ఉండే యాన్ యువాన్‌గా పిలిచే పెకింగ్ విద్యా తోటలో అన్నీ విలువైన విద్యా కుసుమాలే. యాన్ యువాన్ అంటే యాన్ తోట అని అర్థం. సోషలిస్ట్ నేపథ్యానికి తగినట్టుగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రావాల్సిన మార్పులు, అభివృద్ధిపై ఇక్కడి విద్యార్థులకు సరైన అవగాహన కల్పిస్తారు బోధకులు. పరిశోధనా రంగంలోను తనదైన ముద్ర వేసిన పెకింగ్ విశ్వవిద్యాలయంలో అనేక దేశాల విద్యార్థులు చదువుతుంటారు.

డిఫెన్స్ డిఫెండింగే

దేశంలో అతి ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షల్లో నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీయే) ఎంట్రన్స్ గురించి చెప్పుకోవాల్సిందే. 64 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ విద్యాసంస్థ అనేక అంతర్జాతీయ విద్యాలయాలకు దీటుగా బోధనందిస్తోంది. క్రమశిక్షణ, అత్యున్నతమైన విద్య, ఉపాధి అవకాశాలకు ఇది కేంద్రం. దేశ భద్రతకు ఎంతో కీలకమైన కేడెట్‌లను తయారుచేయడంలో మిగతా దేశాల సైనిక విద్యాలయాలు దీని వైపు చూడాల్సిందే. భవిష్యత్తుల్లో యుద్ధ విద్యలో రాబోయే విప్లవాత్మక మార్పులపై కూడా పూర్తిస్థాయి అవగాహనతో సాంకేతిక విద్యనందించే ఈ అకాడెమీకి మూడు లక్షల మంది పైనే ప్రతి ఏటా దరఖాస్తులు చేసుకుంటే కేవలం 365 మంది మాత్రమే ప్రవేశం పొందుతారు.

జులియర్డ్ కళల తీరం

శాస్త్ర సాంకేతిక విద్యలను పక్కనబెడితే థియేట్రిక్స్ కలల తీరం జులియర్డ్స్ కళాశాల. సంగీతం, నృత్యం, డ్రామాలో శిక్షణనిచ్చే ఈ కళాశాల న్యూయార్క్ సిటీలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది దీనిలో శిక్షణ కోసం పరితపిస్తారు. 1924లో గ్రాడ్యుయేట్ స్కూల్‌గా మొదలైన ఇది 1926లో ఇన్‌స్టిట్యూట్ ఫర్ మ్యూజికల్ ఆర్ట్స్‌తో విలీనమైంది. ఆ తర్వాత 1951లో డ్యాన్స్, 1968లో డ్రామా డివిజన్ చేరి జులియర్డ్స్ స్కూల్‌గా మారింది. దీని ఘనతకు కొలమానం ఆయా విభాగాల్లో దీని పూర్వ విద్యార్థులు కళారంగంలో అందుకున్న అవార్డుల సంఖ్యే. మొత్తం 105కు పైగా గ్రామీ అవార్డులు, 62 టోనీ అవార్డులు, 47 ఎమ్మీ, 26 బెస్సీ, 24 అకాడమీ (ఆస్కార్) అవార్డులు, 16 పులిట్జర్ ప్రైజ్‌లు, 12 నేషనల్ మెడల్స్ సాధించారు పూర్వ విద్యార్థులు. అంత విశిష్టమైందనే ఆసెప్టెన్స్ రేట్ 6.7 శాతమే ఉంటోంది.

గుండె తడితో నివాళులు

రచయిత : బా రహమతుల్లా
పేజీలు : 204- వెల : 100
ప్రతులకు :
ప్రధాన పుస్తక కేంద్రాలు

పరదాల తెరవెనుక అదృశ్యంగా అణగారిపోతున్న ముస్లిం సోదరలోకంలోని అగాధాలను కథలుగా రాయలేదు... జీవితాన్నే రాశాడు అనేలా ఉన్నాయి బా రహమతుల్లా కథలు. ఇవి పైకి చాలా నిరాడంబరంగా, స్వానుభవాన్ని ప్రకటిస్తున్న సరళ చిత్రణగానే ఉన్నప్పటికీ వాటిల్లో అంతర్లీనంగా గొప్ప కథల్లో ఉన్న శిల్పం కూడా కనిపిస్తుంది. ముస్లిం స్త్రీల జీవితాల్లోని అనేకానేక అంశాల్ని తడిమి గుండె తడితో రాసిన ఈ కథలు చదువుతుంటే హృదయం బరువెక్కక మానదు. గుజరాత్ నరమేధంలో బలి అయిన కుటుంబానికి చెందిన కైరున్నిసాపై మగమృగాలు అత్యాచారం చేసి మరణించిందని వదిలేశారు. అయితే చచ్చినా బాగుండేదనుకుంటూ ఆమె బతికింది. బొంబాయిలో సామాజిక కార్యకర్తగా పనిచేసుకుంటోంది. సమాజసేవకు తనతో బయలుదేరిన బాషాను బాంబు పేలుడు బలి తీసుకుంది. ఎన్ని ఘాతుకాలు జరగనీ.. నాదేశం గొప్పది, దానికోసమే పని చేయాలని నిర్ణయించుకున్న కైరున్నిసా కథలో ఆమె దేశభక్తి రోమాంచితమే. ఒక అన్న తన చెల్లెలు గురించి కనురెప్పల అంచున నిలుచున్న అశ్రువులతో చెప్పిన విషాద కావ్యమే బడోంకి ఈద్ (బహెన్). పాతికేళ్ల పాటు నవ్వి.. వందేళ్లు నవ్వకుండా చేసిందని అన్న పడే మనోవేదన చదివితే హృదయం ద్రవించక మానదు. తల్లి ప్రేమ ఎంత గొప్పదో చెప్పే కథ 'మా'. పేదరికంలో బతుకు బండి లాగించి పిల్లల్ని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తల్లి జ్ఞాపకాలను పదిలపరుచుకుని జీవితకాలం గుర్తుండిపోయేలా రాసిన ఈ కథ చదివిన వారికి తమ మాతృమూర్తులు మననానికొచ్చి కళ్లు చెమర్చక మానవు. భర్త చనిపోయి, కొడుకు ప్రేమ వివాహం చేసుకుని వెళ్లిపోగా.. వయసొచ్చిన కూతుళ్లకు పెళ్ళిళ్లు ఎలా చేయాలని కుమిలిపోయే తల్లిలాంటి ఓ అత్త అంతర్మథనమే అమ్మీజాన్ కథ. భర్త చనిపోయాక ఆయన ఉద్యోగం కొడుకుకు రాగా, అతడేమో ఓ బ్రాహ్మణ పిల్లను మనువాడాడు. జహింగీర్ పేరును జగదీశ్వర్ అని మార్చుకుని వేరే ఊళ్లో కాపురం పెట్టాడు. కొడుకును చూడ్డానికి వచ్చిన తల్లిని, చెల్లెళ్లను సైతం తన ఇంటికి రాకుండా జాగ్రత్త పడి తన కూతుళ్లను దూరాన ఉంచి తల్లికి కనబడేలా చేయడం ఏ తల్లికైనా దిగమింగుకోలేని దు:ఖమే.. గానుగ ఎద్దులా శ్రమించిన తండ్రి తన పిల్లలపై చూపిన మమతానురాగాలు, మరచిపోలేని మధురానుభూతులను హృద్యంగా చెప్పినదే 'బా'. ఎద్దు చనిపోయాక కుటుంబ పోషణ కోసం ఆయనే ఎద్దులా బండిలాగి కష్టనష్టాలకు ఎదురొడ్డి నడిచిన తండ్రి కథ చదవగానే ఎవరికైనా తమ ప్రియమైన తండ్రులు గుర్తుకు రాకమానరు. ముస్లిం ఉద్యోగి అద్దె ఇళ్ల అవస్థలను తెలిపేదే 'కిరాయి మకాన్. హిందూ ముస్లింల ఘర్షణల నేపథ్యంలో ఉద్యోగంలో చేరడానికి వచ్చిన అబ్దుల్లాకు అద్దె ఇల్లు దొరకదు. అగ్రకులాల వారి ఇళ్లల్లో అద్దెకు ఇవ్వరని, ఇచ్చేవారు చాలామంది ఉన్నారని యూనియన్ నాయకులు నచ్చజెప్పడంతో రాజీనామాను ఉపసంహరించుకునే వరకు సాగిన ఈ కథను ఆసక్తిగా మలిచారు. ప్రేమ కథల్లో సాఫల్యం కన్నా వైఫల్యంలోనే గాఢత్వం కనిపిస్తుంది. ఒక ముస్లిం యువకుడు మహేశ్వరి అనే యువతిని ప్రేమించగా ఆమె కూడా ప్రేమించినప్పటికీ తనకు చెల్లెళ్లు ఉన్నందున కుల, మతాంతర వివాహం కుదరదని చెప్పడంతో ఆ ప్రేమ విఫలమయింది. వైఫల్యంలోని వేదన విముక్తి కోసం ప్రయత్నాన్ని వర్ణించడమే 'ప్యార్ మీర్జా మహేశ్వరికా' కథ. హిందువుల పండుగల్లో ముస్లింలు, ముస్లింల ఉత్సవాలు, ఉర్సుల్లో హిందువులు పాల్గొనడం ఈనాటికీ ఉంది. ఈ సహకారాన్ని, సహజీవనాన్ని ఆయా సంస్కృతుల నేపథ్యంలో చక్కగా చిత్రించిన కథ 'బుచ్చిగాని బాగోతం'. ఇక 'చాంద్ కి ఈద్', 'అఫ్జల్, 'నర్గిస్',' బోర్డర్స్' కథలు కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ సంపుటిలో తెలుగు పాఠకుల కోసం తెలియని కొన్ని ఉర్దూ పదాలకు బ్రాకెట్లో తెలుగు అర్థాలిస్తే అర్థవంతంగా ఉండేది.

- టి.డి

గాలి అద్దం

రచయిత: ఎం.ఎస్.నాయుడు
వెల: 120/-, పేజీలు: 182
ప్రతులకు: వాసిరెడ్డి పబ్లికేషన్స్,
బి-2, టెలికామ్ క్వార్టర్స్,
కొత్తపేట, హైదరాబాద్-60

గాలి, అద్దం అనే విభిన్న అంశాలను తీసుకుని కవితలుగా మలిచారు ఎం.ఎస్.నాయుడు. కవి తన ప్రతి కవితలోను ఏదో ఒక కొత్తదనాన్ని చూపటానికి ప్రయత్నించారు. అంతే కాక ప్రతి కవితకు ఆలోచనాత్మకమైన పేర్లు పెట్టారు. దాదాపు వంద కవితలకు పైగా గల ఈ కవితా సంపుటిలో కొన్ని లఘు కవితలు, కొన్ని దీర్ఘ కవితలున్నాయి. ప్రతి కవితలోను ఏదో ఒక అంశాన్ని తీసుకుని దాన్ని క్లుప్తంగా, సూటిగా చెప్పారు కవి. ప్రారంభ కవిత 'అద్దం-కిటికీ' చిన్నదే అయినా ఇందులో భావం చాలా ఎక్కువ. 'మనిద్దరం తొంగి చూసే వాళ్లమే/దేనిని చూశామో గుర్తుంచుకోము/ దేనిని చూడాలో ఎప్పటికీ తెలియదు/మనమిద్దరం ఎదరుచూసేది దేని కోసం...' అంటూ అద్దం కిటికీల వేదనను చెప్పిన విధానం బాగుంది. అలాగే పువ్వు ఒకటి సముద్ర తీరానికి వస్తే, ఆ పువ్వును కెరటం సముద్రంలోకి తీసుకెళ్లే విధానాన్ని గురించి రాసిన కవిత 'పూలలో సోమరి పువ్వొకటి/సముద్ర స్నానానికి సిద్ధమైంది...' అంటూ మొదలై చివరిలో 'సోమరి అలొకటి...' అంటూ ముగించారు. 'నేను లేని రాత్రి' అనే కవితలో కవి తన ఆవేదన తెలియపరచడానికి వాడిన పదజాలం చదవాల్సిందే. 'రాత్రి లేని నేను/లేని నేనులో రాత్రి/తపనో తనువో తమస్సో/త్రికాల శూన్య నిశ్శబ్దమో' అంటూ సాగుతూ 'శ్రుతో శ్రోతో సూక్తో/అయ్యే జ్ఞాపకాలొద్దు.../రాత్రి నీలా నేను అవుతున్నానా...' అంటూ ముగిస్తాడు కవి. ఇలా ఈ పుస్తకంలోని కవితలన్నిటిని కవి తన ఆలోచనలకు పదాలను కూర్చి కవితలుగా మార్చారు. అందువల్ల ఒక్కసారి చదివితే అర్థం కావు. మనసు పెట్టి చదివితే కవి భావం అర్థమవుతుంది. పెద్ద కవితల కన్నా చిన్న కవితలు అర్థవంతంగా ఉన్నాయి. పుస్తకంలో విషయ సూచిక ఇవ్వకపోవడం వల్ల ఏ కవిత ఏ పేజీలో ఉందో తెలియదు. తదుపరి ప్రచురణలోనైనా విషయ సూచిక ప్రచురిస్తే బాగుంటుంది.

- విష్ణుభొట్ల రామకృష్ణ

ప్రాణి కోటి ఊపిరి



సూక్ష్మజీవులు, వృక్షాలు, కీటకాలు, జంతువులు, సముద్ర జీవులు ఇలా జీవజాలమంతా ఏ ప్రాంతంలోనైతే మరో ప్రాంతం కన్నా విభిన్నంగా, వైవిధ్యంగా ఉంటుందో అలాంటి ప్రాంతాల్ని జీవ వైవిధ్య సముదాయాలంటారు.

ప్రపంచంలోనే మెగా జీవ వైవిధ్య దేశాల్లో భారత్ ఒకటి. ఇక్కడ కోస్తా తీరాల నుంచి వర్షారారణ్యాలు, మడ అడవుల నుంచి ఉష్ణమండల అరణ్యాలు, హిమాలయాల నుంచి ఎడారి నేలల వరకు అన్ని రకాల ప్రాంతాలకు చెందిన జీవజాల జాడ కనిపిస్తుంది.

మొత్తం 50 వేల వృక్ష, 40 వేల జంతు, 2546 మత్స్య జాతులకు ఆలవాలమీ దేశం. 11 వేల జాతుల పూల మొక్కలు భారత్‌లో ఉన్నాయని అంచనా. 198 జాతుల ఉభయచరాలు, 423 జాతుల క్షీరదాలు, 1331 పక్షి జాతులు, 408 జాతుల సరీసృప జాతులున్నాయి.

మొత్తం 7516 కి.మీ. కోస్తా తీరంలో కేవలం 1 శాతం మాత్రమే పరిరక్షణలో ఉంది. మిగతా ప్రాంతమంతా పట్టణాభివృద్ధి, పారిశ్రామికీకరణ, చేపల వేట, నౌకాశ్రయాలు తదితర కారణాల వల్ల అక్కడి జీవజాలం ధ్వంసమవుతోంది.

ప్రపంచంలోనే అత్యంత తడి, పొడి, వేడి, చల్లని ప్రాంతాలు ఇక్కడున్నాయి.

సుమారు 50 వేల రకాల వరి జాతులు దేశంలో ఉన్నాయని లెక్కలు. ఇదే ప్రపంచానికి వరి రిజర్వాయర్‌ను చేసింది.

అందుకే భూమ్మీద కేవలం 2 శాతం నేల ప్రాంతమే ఉన్నా కూడా ఇక్కడ భూగోళంపైనున్న 8 శాతం జీవ వైవిధ్యం కనిపిస్తుంది. ప్రపంచంలోని 11 శాతం వృక్ష వైవిధ్యం భారత్‌దే.

భూమండల పర్యావరణానికి అత్యంత విలువైన సంపదగా భావిస్తున్న రెండు జీవ వైవిధ్య హాట్‌స్పాట్‌లే హిమాలయాలు, పశ్చిమ కనుమలు.

అత్యంత జీవ వైవిధ్యమున్న పగడపు దిబ్బల్ని దేశపు సముద్ర తీరం కలిగి ఉంది.

6.5 కోట్ల ఏళ్ల క్రితం ఆస్టరాయిడ్‌ల వల్ల ఏ విధంగా సామూహిక జీవ హననం జరిగి భూమ్మీద జీవ వైవిధ్యమంతా కనుమరుగైపోయిందో అంతే వేగంగా గత 35 ఏళ్ల నుంచి మనిషి వల్ల జీవ జాలం కనుమరుగయ్యే ప్రమాదంలో పడింది.

చీతా, ఖడ్గమృగం, గులాబీ రంగు తలున్న బాతు, హిమాలయ పర్వత కోలంకి పిట్ట కనుమరుగయ్యాయి. మరెన్నో జీవ జాతులు పర్యావరణ అసమతుల్యత, కాలుష్యం వల్ల ప్రతి 20 నిమిషాలకు ఒక జాతి జాతంతా మొత్తానికి తుడిచిపెట్టుకుపోతోంది. ఈ సంక్షోభానికి కారణమైన కారణాల్లో మనిషే పెద్ద క్రిమినల్.



మొత్తం 16 రకాల అడవులు ఇక్కడ ఉంటాయి. ఎప్పటికీ పచ్చగా కళకళలాడే హరితారణ్యాలు దేశానికి ఓ ఆస్తి.

భూమ్మీద మరెక్కడా కనిపించని 33 శాతం మొక్కల జాతులు దేశంలోనే ప్రత్యేకంగా మనుగడ సాగిస్తున్నాయి.

44 క్షీరదాలు, 55 పక్షి, 187 సరీసృప, 110 ఉభయచర జాతులు కేవలం భారత్‌లోనే కనిపిస్తాయి.

మడగాస్కర్‌కు చెందిన 98 శాతం జీవజాలం భూమ్మీద మరెక్కడా మనుగడ సాగించలేనంత సున్నితమైంది.

వేలాది మొక్కల జాతులున్నా కేవలం 12 పంట జాతులు ప్రపంచ జనాభా 80 శాతం తిండి అవసరాల్ని తీరుస్తున్నాయి.

(మే 22న ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా...)

అఫ్ఘనిస్థాన్‌లోని మారు మూల ప్రాంతాలు నిత్యం కాల్పుల శబ్దాలతో హోరెత్తుతుంటాయి. అక్కడి చిన్నారులకు కూడా ఆ శబ్దాలు తప్ప మరే ఇతర విషయాలూ తెలీదు. సూర్యుడు ఉదయించినప్పటి నుంచి అస్తమించే వరకూ ఎప్పుడేం జరుగుతుందో తెలీని ప్రమాద ఘంటికలు మోగుతుంటాయి. నిత్యం బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్న ఆ బీద బతుకుల్లో వెలుగు నింపే ప్రయత్నం చేస్తున్నాడు సాబిర్ హుస్సెయిని. చిన్నారులు చదువుకునేందుకు వారం వారం పుస్తకాలు అందించడం కోసం తన సైకిల్‌నే ఒక మొబైల్ లైబ్రరీగా మార్చాడు.

సేవ



సైకిల్ లైబ్రరీ

పిల్లలకు మతపరమైన విషయాలు తప్ప మరే ఇతర పాఠాలు బోధించినా, పుస్తకాలు అందినా ఊరుకోమంటూ హుస్సెయినీకి తాలిబన్‌ల బెదిరింపులు కూడా అందాయి. అలాంటి బెదిరింపులను సైతం లెక్కచేయకుండా ఆఫ్ఘానిస్థాన్ గ్రామాల్లోని పరిస్థితుల్లో మార్పు తెచ్చేందుకు, ప్రాథమిక విద్యకూడా అందే వీల్లేని పరిస్థితుల్లో పిల్లలకి నాణ్యమైన విద్య అందించే ప్రయత్నం చేస్తున్నాడు హుస్సెయిని.

హుస్సెయినీ ఆఫ్ఘానిస్థాన్‌లోని బమియాన్ నగరంలోని ఒక స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నాడు. బమి యాన్‌లోని తన మిత్రులతో జరిగిన సంభాషణల్లో భాగంగా సైకిల్‌పై మొబైల్ లైబ్రరీ నిర్వహించాలను కుంటున్న విషయాన్ని మిత్రులకి తెలియజేశాడు. పాఠశాలలు లేని గ్రామాలకు మొబైల్ లైబ్రరీ ఎంతగానో ఉపయోడపడుతుందనే ఉద్దేశంతో వారు కూడా తమచేతనయిన ఆర్థిక సాయం అందించారు. కొందరు విదేశాల్లో ఉన్న స్నేహితుల వద్ద నుండి కొంత మొత్తాన్ని సేకరించి హుస్సెయినీ అందించారు. తన సొంత డబ్బుతోపాటు మిత్రులందించిన ఆర్థిక సాయంతో రెండు వందల కథల పుస్తకాలతో మొబైల్ లైబ్రరీ ఏర్పాటు చేశాడు. తర్వాత ఆ సంఖ్య 6000 పుస్తకాలకు చేరుకుంది. వారాంతంలో తన సైకిల్‌పై ఈ పుస్తకాలన్నీ అమర్చి బమియాన్ నగరంలోని మారుమూల గ్రామాలకు చేరుకునేవాడు. గ్రామాల్లో చాలా మంది పిల్లలు కథల పుస్తకాలు చదివే వయసు దాటిన వారే అయినా వారికి కనీసం చదవడం, రాయడం కూడా రాకపోవడం ఆయన్ను కలచివేసింది. అలాంటి వారందరికి తనే అక్షరాలు నేర్పాడు. ప్రతి గ్రామంలో వారం వారం తను ఇచ్చిన పుస్తకాలను రాసుకుంటూ ఒక చిట్టాని తయారు చేస్తాడు. ఇలా చేయడం వల్ల పిల్లలకి, ఇచ్చిన పుస్తకాలే ఇచ్చి విసుగు తెప్పించకుండా ఉండటంతోపాటు ఇచ్చిన పుస్తకాల్ని తిరిగి తీసుకోవడం తేలికవుతుందనేది అతని ఉద్దేశం. కొత్త కొత్త పుస్తకాలతో ప్రత్యక్షమయ్యే హుస్సెయినీ రాకకోసం గ్రామాల్లో పిల్లలు పడిగాపులు కాస్తుంటారు. మొట్టమొదట చిట్టి కథలను చదివిన పిల్లలెందరో ఇప్పుడు విక్టర్ హ్యూగో, జాక్ లండన్, ఫ్రెంచ్ ప్రఖ్యాత రచయిత ఆంటోనీ ది సెయింట్ రచనలతో పాటు సమద్ బెహరంగి, ఫెర్‌దౌసి రచనలు చదవడానికి ఇష్టపడుతున్నారు. కొందరు చిన్నారులు టివిలో వారు వీక్షించే బ్యాట్‌మ్యాన్ కామిక్ పుస్తకాలను కోరుకుంటున్నారు. అయితే విద్యార్థులు కోరుకునే వివిధ పుస్తకాలను అందించడం తను పోగుచేసిన డబ్బుతో సాధ్యపడకపోయినా తనకి చేతనైనన్ని పుస్తకాల్ని కొనే ప్రయత్నం చేస్తుంటాడు.

హుస్సెయినీ చేస్తున్న సైకిల్ యాత్రలకి ప్రభావితులైన కొందరు యువకులు గ్రామాల్లో పిల్లలకి పుస్తకాలను అందించేందుకు ముందుకొచ్చారు. దాదాపు 20 మంది ఔత్సాహికులు వలంటీర్లుగా పనిచేస్తున్నారు. అందరూ కలసికట్టుగా నడుపుతున్న మొబైల్ లైబ్రరీ అక్కడి పిల్లల్లో మార్పుకి దోహదపడింది. పుస్తకాలు చదివించడం ద్వారా పిల్లలకి విజ్ఞానాన్ని అందించగలుగుతాం. నిరంతరం మారణహోమాన్ని తలపించే అఫ్ఘనిస్తాన్ లాంటి దేశాల్లో, సమాజంలోనే కాదు ఆచారాలు కట్టుబాట్ల పేరుతో ఇళ్లలోనే ఎంతో మంది చిన్నారులు హింసని ప్రత్యక్షంగా అనుభవిస్తుంటారు. అలాంటి చిన్నారుల జీవితాల్లో ప్రశాంతతతోపాటు ఆనందాన్ని అందిస్తున్నాయి పుస్తకాలు. పిల్లలు వీటికి ఎంతగా ప్రభావితులయ్యారంటే “ ఒక సారి సాబెర్ గ్రామంలోని చిన్నారులతో మాట్లాడుతూ ఆయుధాలకు స్వస్తిచెప్పి, పుస్తకాలను మన గ్రామాల్లో స్వాగతిద్దాం” అనే నినాదాన్ని ప్రస్తావించాడు. ఈ మాటలే ఆ చిన్నారుల్లో నాటుకుపోయాయి. తర్వాత వారం తను అక్కడికి చేరుకునే సరికి పిల్లలందరూ ఒక గుంపుగా చేరి వారి వద్ద ఉన్న పిస్తోలు బొమ్మలన్నిటిని హుస్సెయినీకి అందించారు. దీనికి బదులుగా వారు మరుసటి వారం పుస్తకాల్ని ముందుగా తమకు మాత్రమే అందించాలని కోరుకున్నారు. సాబెర్ భార్య కూడా టీచర్ వృత్తిలో ఉండడంతో ఒక విద్యార్థి “తాలిబన్‌లో ఉన్న తమ బంధువు ఒకరు మిమ్మల్ని చంపేస్తారు” అంటూ బెదిరించాడు. ఇలాంటి వత్తిడి పరిస్థితుల్లోనూ సాబెర్ తన ప్రయాణాన్ని మానుకోలేదు.



కవిత్వమ్

మళ్ళీ మళ్ళీ నీకై

ఓ సారి ఓ జానడు తీరుబాటు చేసుకోగలవా..
నా ఈ గుప్పెడు మాటల్ని నీ గుండెలోకి ఒంపాలిగా మరి...
తుఫాను రాతిరి సముద్రతీరంలా
వేల కిలోమీటర్ల వేగంతో
ఆలోచనలు పరుగెడుతోంటే
అద్భుతాలు అగాధంలో దాగి
ఒక్కొక్కటిగా బయటపడ్డట్లు
నా మనసు లోతుల్లో నీ జ్ఞాపకాలు
వరుసలు వరుసలుగా వుండి
ఒక్కసారిగా తెగిన ముత్యాలహారంలోని
ముత్యాలు దొర్లి పరచుకున్నట్టు
మనోమైకంలో ప్రతి ఆలోచన్లోకి దొర్లిపోతాయి
నీలోకి నా ఏకాంతపు విత్తుల్ని విత్తేసి
అవి మోహనంగా మొలకెత్తడాన్ని చూస్తుంటే
పచ్చికపై పచ్చదనం పరుగెడుతున్నట్టు
వెలుగు విరులు వికసిస్తున్నట్టుంది
ఒక జీవిత కాలపు అనుభూతుల్ని
బోన్సాయిలా చేసి నా ముంగిట్లో పాతేశావ్....
ప్రతిసారి...ఆ అనుభూతుల
జడివానలో తడిసి..
మురిసి
మళ్ళీ మళ్ళీ
నీకై కురుస్తూ నేను..

- కళ్యాణదుర్గం స్వర్ణలత
98486 26114

ఖాళీ గదుల్ని చేసుకుని

నిజమే...
ఆమె అన్నది నిజమే
ఖాళీ గదుల్ని చేసుకుని
కలల ఊబుల్లో
కూరుకు పోతున్నారు వీళ్లు
వీళ్ల కలల్ని కృత్రిమ రంగుల్లో
పులుముకుంటున్నారని
వీళ్లకెప్పుటికీ అర్థం కాదు
గాజు తెరల్ని ముందేసుకుని
మానవీయ స్పర్శలకు దూరంగా
గాలిలో మేడలు కడుతున్నారని
వీళ్లకేమాత్రం తెల్వదు
సెల్‌ఫోన్లు... ల్యాప్‌టాప్‌లు... టాబ్లెట్లు
ముందేసుకుని మునిగిపోతున్నారు
పుస్తకాలకు దూర దూరంగా జరుగుతున్నారు
మాట్లాడుకోవటాలు మానేసి
మర యంత్రాల మంత్ర నగరాల్లో
తప్పిపోయి తిరుగుతున్నారు
ఎవరి ప్రపంచాలను వాళ్లు
చిన్న చిన్న గళ్లుగా విభజించుకుని
ఏకాంత ద్వీపాల్లా కదిలిపోతున్నారు
నిజమే ఆమన్నది నిజమే....
గాజుతెరల్ని చించుకుని
నేనింకా పుస్తకాల మధ్యే తిరుగుతున్నాను
అక్షరాల సీతాకోకచిలుకలతో ఆడుకుంటూ
మానవత్వపు తోటంతా తిరుగుతున్నాను
పుస్తకాల పలకరింపుల్లో
మనుషులు దర్శనమిస్తారు
మనుషులు కనిపించని నాలోని
మహారణ్యాలను కాల్చేస్తూ
మనిషి గాలి సోకే
మంచి పుస్తకమేదో వెతుకుతాను
ఆమన్నది నిజమే
వీళ్లంతా
సెల్‌ఫోన్లు...లాప్‌టాప్‌లు...టాబ్లెట్లలో
మునిగిపోతున్నారు
మెదళ్లను ఖాళీ గదుల్ని చేసుకుని...

- సిఎస్ఎన్
7093075453

కథ



చరమాంకం

- అంజనీ యలమంచిలి

రోజులాగే...

ఉదయం లేవగానే కాఫీ తాగుతూ.. పేపర్ చూస్తోన్న నాకు అంతరాయం కలిగిస్తూ... మొబైల్ గంట కొట్టినట్టు మోగుతోంది. పేపర్‌లోంచి తలెత్తకుండానే ఫోన్ చేతిలోకి తీసుకొని 'హలో' అన్నా...

అటువైపు నుంచి ఎంతో ఆదుర్దాగా అత్తయ్య గొంతు...

పేపర్ పక్కన పెట్టి... 'అత్తయ్యా చెప్పండీ....'

'మీ... మీ... మామయ్యకు ఆరోగ్యం బాగుండలేదు....'

అత్తయ్య మాటలతో... ఏమైందోననే ఆందోళనను అణచిపెట్టుకునే ప్రయత్నం చేస్తున్నా... గొంతులో ఏదో వణుకు...

'అయ్యో... ఏమైందత్తయ్యా.... మొన్నా మధ్య బాగానే వున్నారుగా...

ఇప్పుడేమయింది... సడన్ గా...' అతి కష్టం మీద అనగలిగాను.

'మీ మామయ్య అంటే నీకెంతిష్టమో నాకు తెలుసుగా.... అందుకే.. నీకే ముందు ఫోన్ చేశాను...' అంటూ మాటలు రాక.. వెక్కిళ్ళ పడుతోంది.

'ఊర్కో అత్తయ్యా... నేను వెంటనే బయల్దేరుతున్నా...' అంటూ అత్తయ్యను అనునయించే ప్రయత్నం చేశా.

అప్పటివరకూ ఉన్న ఉత్సాహం నీరుగారిపోయింది. మామయ్యకు ఏమైందోననే ఆందోళన ఎక్కువైంది.

చిన్నచిన్న పనులుంటే పూర్తి చేసుకొని... గబగబా బయల్దేరాను.. మామయ్య వాళ్ల ఊరికి....

•••

ఎంత త్వరగా వెళ్లాలనుకున్నా... డ్రైవర్ రావడం లేట్ అవడంతో గంట ఆలస్యంగానే బయల్దేరాను. దారంతా మామయ్య ఆలోచనలే. మామయ్యతో నాకెంత అనుబంధమనీ.... నేను బాగా చిన్నప్పుడు నావల్ల అమ్మతో తిట్లు తినేవాడు. ఒకసారి అమ్మ హాస్పిటల్‌లో వుంటే... అక్కని, నన్నూ మామయ్య అమ్మదగ్గరకు తీసుకెళ్లాడు. నేను చిన్నదాన్నని తన భుజాలపై ఎక్కించుకున్నాడు. అక్కను చెయ్యి పట్టుకొని

నడిపించాడు. హాస్పిటల్‌కి వచ్చేసరికి అక్క కాళ్లకు బొబ్బలొచ్చేశాయి. అమ్మ ఇక ఒకటే ఏడుపు... మామయ్యకు తిట్లు...

'అమ్మా! మామయ్య గారింటికొచ్చేశాము' అని డ్రైవర్ చెప్పడంతో... మామయ్య జ్ఞాపకాల నుంచి బయటపడి... హడావుడిగా కారు దిగి, లోపలికెళ్లాను. లోపలికెళ్లిన నాకు... ఆ ఇంటి వాతావరణం, ఇంట్లో మనుషులను చూసి ఆశ్చర్యపోయాను. ఆయనకు ముగ్గురు కూతుళ్లు. వాళ్లుకాకుండా ఇంకా నలుగురైదుగురు ఎవరెవరో వున్నారు. వాళ్లకు కాఫీలు, టిఫిన్లు... అందించే హడావుడిలో ఉన్నారు.

మామయ్యకు బాగోలేదని అత్తయ్య అంత ఆందోళనగా చెప్పింది. కానీ... ఇక్కడ కనిపిస్తోన్న పరిస్థితి అందుకు భిన్నంగా వుంది. ఏమిటిదంతా... ఏం జరుగుతోందో తెలియక నాకంతా గందరగోళంగా వుంది.

నన్ను చూసిన అత్తయ్య గబగబా ఎదురొచ్చింది... కౌగిలించుకొని కన్నీళ్లు పెట్టుకుంది. తనను ఊరడిస్తూనే....

'అసలేమైందత్తయ్యా.... ఇప్పుడెలా వున్నారు..' అంటూ ప్రశ్నల వర్షమే కురిపించాను.

'ఆయనకు పక్షవాతం... మంచం మీదే వుంటున్నారు... రోజురోజుకి పరిస్థితి దిగజారిపోతోంది' అంటూ బోరుమంది.

వస్తున్న దుఃఖాన్ని కంట్రోల్ చేసుకుంటూ... అత్తయ్యను కాస్త అనునయించి, 'పద... వెళదాం' అన్నా.

'నువ్వు పదా... నేను జ్యూస్ తీసుకొస్తా...'

ఆ ఇల్లు... పరిసరాలు అంతా ఒకసారి కలయజూశాను. చిన్నప్పుడు ఈ ఇల్లంతా చెంగు చెంగున తిరిగిన నాకు... ఇప్పుడు అడుగులే పడటంలేదు. మావయ్య గది ఎంతో దూరం ఉన్నట్టుగా అనిపిస్తోంది. అడుగులు భారంగా పడుతున్నాయి. నెమ్మదిగా అడుగులో అడుగేసుకుంటూ... గుమ్మంలోకి వెళ్లేసరికి కాళ్లు వణకడం మొదలైంది.

ఎదురుగా మావయ్య... నన్ను భుజాలపై ఎక్కించుకొని అల్లారుముద్దుగా పెంచిన మావయ్య....

అంపశయ్యపైనున్న భీష్ముడిలా మంచంపై అచేతనంగా పడివున్నారు. ఆయనను ఆ స్థితిలో చూసి... దుఃఖం ఆగలేదు.

కళ్లుమూసుకొని వున్నా... కదులుతున్నారు... అంటే మెలకువగానే వున్నారు.

వస్తున్న దుఃఖాన్ని కంట్రోల్ చేసుకుంటూ... నెమ్మదిగా మంచం దగ్గరకు వెళ్లా. ఎంత నెమ్మదిగా నడిచినా.. నా అడుగుల శబ్దానికి మెల్లగా కళ్లు తెరిచారు.

నన్నక్కడ... ఆ పరిస్థితుల్లో అంత దగ్గర చూడడం ఊహించలేదన్నట్టుగా... ఆయన ముఖంలో వ్యక్తమౌతోన్న ఆనందం.. ఉద్వేగం... బాధ... వెల్లువలా పొంగుతూ... కన్నీళ్లుగా బయటకొస్తున్నాయి....

మంచంపై ఆయన పక్కనే కూర్చుంటూ... చెయ్యి కదిలించడానికి ప్రయత్నం చేస్తూ... కదిలించలేకపోతోన్న అసహాయత ఆయన ముఖంలో ప్రతిఫలిస్తోంటే... తన చెయ్యిపై నెమ్మదిగా నొక్కాను... ఏం ఫర్వాలేదులే అన్నట్టుగా...

'మావయ్యా... ఇప్పుడెలా వుంది...' అడిగా నెమ్మదిగా...

ఏదో చెప్పాలనే తాపత్రయం... ఏమీ చెప్పలేని అసహాయత తన కళ్లలో...

మావయ్యను ఆ స్థితిలో చూడాల్సివస్తుందని ఎప్పుడూ అనుకోలేదు.

నా చెయ్యి పట్టుకొని అడుగులు వేయించిన ఆ చెయ్యి... ఇప్పుడు కదిలించలేని స్థితిలో...

మా మావయ్య ఎంత మంచివాడు. తన కూతుళ్లకంటే కూడా ఎక్కువ ఇష్టంగా చూసేవాడు.

నా ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ... తలుపు చప్పుడు. జ్యూస్, కాఫీ తీసుకొచ్చింది అత్తయ్య.

చంటమ్మా... కాఫీ తీసుకో... నాకు కప్పు ఇచ్చి, మావయ్యకు జ్యూస్ తాగించే ప్రయత్నం చేస్తోంది.

తన ఒక్కదానివల్ల కాకపోవడంతో... కాఫీ కప్పు పక్కన పెట్టి నేనూ సాయం వెళ్లా.

బయటినుంచి పెద్దపెద్దగా నవ్వులు... అరుపులు... ఇల్లులా లేదు. సంతలా వుంది. ఆ శబ్దాలకు మావయ్య అసహనంగా కదులుతున్నారు... నొసలు చిట్లిస్తూ..

అత్తయ్య వైపు చూశా... ఏమీ చేయలేనన్నట్లుగా తల దించుకుంది.

జ్యూస్ తాగించడం అయిన తర్వాత... బయటికొచ్చి చూసాను. అక్కడి వాతావరణం... మనుషుల తీరు.. పెళ్లి ఇంట్లో వుండే సందడిని తలపిస్తోంది. మావయ్య స్థితికి కించిత్ బాధపడుతున్నట్టుగా ఎక్కడా కనబడ్డంలేదు. మావయ్య కూతుళ్లు ముగ్గురూ వాళ్ల అత్తవారింటి బంధువుల సేవలో పోటీ పడుతున్నారు.

'మన తరపు వాళ్లందరూ చూడ్డానికొచ్చారు. ఒక్క బావగారు తప్ప. ఆయన కూడా వస్తే బావుగుంటుంది కదా'.. తన అత్తగారికి టిఫిన్ ప్లేట్ అందిస్తూ చెబుతోంది పెద్దది.

'అవునక్కా... ఇంకా రావాల్సిన వాళ్లు.. చూడాల్సిన వాళ్లు ఎవరైనా ఉన్నారేమో చూసి... అందరికీ ఫోన్లు చెయ్యి..' అంటోంది మూడోది.

'ఆ.ఆ.ఆ.. అదే మంచిపని. తర్వాత మాకు చెప్పలేదంటారు. ఇంకా ఎవరెవరు రావాలో ఒకసారి గుర్తుచేసుకోండి...' అంటూ అసందర్భంగా... పెద్దపెట్టున నవ్వుతున్నాడో బట్టబుర్రాయన.

ఆయన వ్యంగ్యానికి నా కోపం నషాళానికంటింది. గబగబా వాళ్ల దగ్గరకెళ్లా...

'రా..రా.. నిన్ను పలకరించడమే కుదరలేదు.... మా అత్తగారు వాళ్లు వచ్చారు నా....న్న..' అంటూ నా కోపాన్ని చూసి మధ్యలోనే ఆపేసింది పెద్దది.

అప్పుడే ఏదో జరిగిపోయినట్టు ఎందుకీ హడావుడి... కనీస మానవత్వం లేని వీళ్లు మనుషులా..? లోపలికెళ్లా. నా కోపాన్ని చూసి.. కాస్త నెమ్మదించినా.. ఇంకా మాట్లాడుకుంటూనే వున్నారు.

ఆయనకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు కనీస ప్రయత్నం ఆ మనుషుల్లో కనబడకపోవడం నన్నెంతో బాధించింది.

ఇవాళ వాళ్లున్న స్థితికి రావడానికి మావయ్య ఎంత కష్టపడ్డారు. ఆ కతజ్ఞత వాళ్లెవరిలోనూ కనిపించడంలేదెందుకు? బంధాలకు... అనుబంధాలకు విలువే లేదా? పెద్దలను గౌరవించాలనే మన సంస్కృతి, సంప్రదాయాలకు నీళ్లొదిలేశారా?

వద్ధాప్యంలో ఆలనాపాలనా చూడాల్సిన ఇలాంటి సంతానమేగా... తల్లిదండ్రులను భారంగా భావించి

వద్ధాశ్రమాల్లో వదిలేస్తున్నారు.

దీనికి పరిష్కారమేంటి? వీళ్లు నొచ్చుకోకుండా మావయ్యను కాపాడుకునే ప్రయత్నం చెయ్యాలి.

ఇలాంటి వాతావరణంలోనే వుంటే... ఆయన ఎంతో కాలం బతకరు.

కానీ... వీళ్లకెలా చెప్పాలి... అర్థం చేసుకుంటారా... అపార్థం చేసుకుంటే...

నన్నేమనుకున్నా ఫర్వాలేదు. మావయ్య కోలుకోవాలి. ఈ సమయంలో ఆయనకు మానసిక ప్రశాంతత అవసరం. మందులకంటే కూడా... అయినవారి ఆత్మీయత... అసరా కావాలి. మేమున్నాం... మీకేం ఫర్వాలేదనే భరోసా ఇవ్వాలి. అందుకు ఈ ఇంట్లోని ప్రతి ఒక్కరూ సహకరించాలి.

దీనికి ఏదోక మార్గం ఆలోచించాలి....

వీళ్లకు ఏం చెప్పాలో... ఎలా చెప్పాలో ఆలోచిస్తూ...

మనసులోనే ఒక ప్లాన్ సిద్ధం చేసుకున్నా.

మావయ్య నాపై చూపిన ప్రేమకు ప్రతిఫలంగా కాకపోయినా...

ఇది నా బాధ్యతగా తలకెత్తుకున్నా....

నా ప్రణాళికను అమలు చేసేందుకు పెన్నూ, పేపర్ చేతిలోకి తీసుకున్నా...

✦

మన మహిళా టన్నెల్ ఇంజినీర్

పెద్దపెద్ద సొరంగాలను తవ్వుతూ ఢిల్లీ మెట్రో రైలు మార్గాన్ని వేస్తున్న రోజులవి. చుట్టూ పెద్ద పెద్ద యంత్రాలు.. పనిముట్లు, నిర్మాణ సామాను. వంద మంది కార్మికులు, సైట్ ఇంజినీర్లు అందరూ పురుషులే. ఆ సైట్లో యాన్నీ సిన్హా రాయ్ అనే ఓ మహిళ అడుగు పెట్టారు. నిర్మాణ పనులు చూడటానికి వచ్చిన ఓ సందర్శకురాలు అనుకుని ప్రమాదమని హెచ్చరిస్తూ పక్కకు పంపించేశారు. కానీ యాన్నీ వెళ్లింది నోరెళ్లబెట్టి మెట్రో పనుల్ని దగ్గరగా చూడటానికి కాదు.. సైట్ ఇంజినీర్‌గా ఉద్యోగంలో అది అమె తొలి రోజు. అలాంటి సైట్లకు మహిళ సెట్ కాదన్న మైండ్‌సెట్‌లకు డ్రిల్ చేసేస్తూ తొమ్మిదేళ్ల కెరీర్‌లో ఆమె 'గోదావరి' టన్నెల్ బోరింగ్ మెషీన్‌ను నడిపే స్థాయికి చేరుకున్నారు.

ఢిల్లీ, ముంబై, బెంగుళూరు భారతదేశంలో ఎక్కువ మెట్రో రైలు నిర్మాణాలు జరిగిన పెద్ద నగరాలు. ఆ సొరంగ మార్గాలు తవ్వడానికి ఎంతోమంది శ్రమించేవారు. కొండ ప్రాంతాలు, భూగర్భాలని తవ్వి ఏర్పరిచే మెట్రో రైలు మార్గ నిర్మాణ పనులు ప్రమాదకరమూ, శక్తిసామర్థ్యాలకు, సవాల్ కూడా. మెట్రో సొరంగ తవ్వకం పనుల్లో మహిళా ఇంజినీర్ల మాట వినబడేది కాదు. అలాంటిది యాన్నీ సిన్హా రాయ్ కీలకమైన టన్నెల్ బోరింగ్ మెషీన్‌ను ఆపరేట్ చేయడం మామూలు విషయం కాదు. కోల్‌కతాలోని ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన యాన్నీ నాగ్‌పూర్ విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తిచేశారు. ఇంజనీరింగ్ చదువుతున్న రోజుల్లో మాస్టర్స్ డిగ్రీ చేయాలని కలలు కనేవారు! ఆ సమయంలో తండ్రి మరణించడంతో ఉద్యోగ ప్రయత్నాలు ప్రారంభించారు. ఢిల్లీ మెట్రో రైలు నిర్మాణ పనుల్లో భాగంగా సెన్‌బో కంపెనీలో ఒక కాంట్రాక్టర్ వద్ద 2007 అక్టోబర్‌లో ఉద్యోగంలో చేరారు. తొలి అడుగులన్నీ భారంగానే పడ్డాయి. తన తోటివారందరూ ఆమె ఈ రంగంలో ఎక్కువకాలం నిడబడలేదంటూ ఎగతాళి చేసేవారు. ఎందుకంటే ఆమెతో కలసి పనిచేసేవాళ్లంతా పురుషులే.విశ్రాంతి తీసుకోవడానికి కొంచెం కూడా వీలుండేది కాదు. పని ప్రదేశంలో కనీస సదుపాయాలైన టాయిలెట్స్ కూడా ఉండేవికావు. మట్టి దిబ్బల మధ్య ఎనిమిది గంటల పాటు నిలబడి పనిచేయాల్సొచ్చేది. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లోనూ యాన్నీ ఎప్పుడూ వెనుదిరగలేదు. ఉద్యోగంలో చేరిన తొలిరోజు భూమిని తొలుస్తున్న ఒక పెద్ద మెషీన్‌ని పరిశీలిస్తూ నిలబడింది యాన్నీ. ఉన్నట్టుండి అది స్తంభించడంతో ఒక జెర్మన్ ఇంజనీర్ పక్కనే ఉన్న యాన్నీని పిలిచి ఆ మెషీన్‌లోకెక్కి ఒక నట్టుని తీయమని ఆదేశించారు. అప్పటిగ్గాని యాన్నీకి తను చేయబోయే పనేమిటో అర్థంకాలేదు. మెషీన్‌లోని లోపాన్ని సరిచేసేప్పుడు వాటిలో వాడే హైడ్రాలిక్ అయిల్ తన తలనిండా పడింది. తోటి ఉద్యోగులు ఈ అయిల్‌నే మీ ముఖారవిందానికి జీవితాంతం పూసుకోవాల్సొస్తుందంటూ అటపట్టించారు. తోటి ఉద్యోగులు సరదాకే అన్నా ఆ ఆయిల్ మరకల యూనిఫామే తనకు గర్వంగా ఉంటుందని అంటారు యాన్నీ. ఆ భారీ మెషీన్లే కొత్త జీవితాన్నిచ్చాయంటారు యాన్నీ రాయ్.

ఢిల్లీ టు బెంగళూర్ వయా ఖతార్

ఢిల్లీ మెట్రో పనులు పూర్తయ్యాక అన్ని 2009లో చెన్నై మెట్రో నిర్మాణ పనుల్లో భాగమయ్యారు. ఇలా ఒక్కో ప్రదేశంలో మెట్రోరైలు మార్గాల తవ్వకాల్లో యాన్నీ ఎన్నో కష్టాలను ఇష్టంగా ఎదుర్కొన్నారు. గల్ఫ్ దేశాల్లో పని కోసం ప్రయత్నించిన మొదట నిరాశే మిగిలింది. అవివాహిత మహిళలకివ్వలేమంటూ ఖతార్ ఆమె వీసాను మూడు సార్లు తిరస్కరించింది. విసుగు చెందకుండా 2014లో నాలుగోసారి వీసా కోసం ప్రయత్నించడంతో ఖతార్ రాజధాని దోహ ప్రాంతంలో పనిచేసే అవకాశం తనకు తానే కల్పించుకుంది. 2015లో బెంగుళూరు మెట్రో రైల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీరుగా నియమితులయ్యారు. అది ఆమె వృత్తిలో ఒక మైలు రాయి మాత్రమే కాదు... తొలి మహిళా అసిస్టెంట్ టన్నెల్ ఇంజనీరనే కీర్తిని కూడా అమెకి తెచ్చి పెట్టింది. బెంగుళూరులోని సంపెగ నుండి మెజెస్టిక్ వరకు మెట్రో రైలు సొరంగ మార్గాలు తవ్వేందుకు ఉపయోగించిన గోదావరి మెషీన్ మొరాయించడంతో దాన్ని సరిచేయడం కూడా యాన్నీకే సాధ్యపడింది. ఒక్కోసారి ఆ మెషీన్‌ను తానే నడిపేది కూడా. దక్షిణ భారత్‌లో భూగర్భంలో 4.8 కి.మీ.ల పొడవున నిర్మించిన తొలి సొరంగ మార్గం కూడా అదే.

పాస్తా

తయారుచేసే విధానం

ముందుగా ఒక ప్యాన్‌లో నీరు పోసి మరగనివ్వాలి. నీరు మరుగుతుండగా కొద్దిగా ఉప్పు, నూనె వేసి కలపాలి. తర్వాత పాస్తా కూడా వేసి 10 నిమిషాల పాటు ఉడకనివ్వాలి. మరీ ఎక్కువసేపు కాకుండా పాస్తా కాస్త మెత్తపడే వరకు ఉంచి ప్యాన్‌ని స్టౌపై నుండి తీసి పక్కన పెట్టుకోవాలి. ప్యాన్‌లో మిగిలిన నీటిని ఒక బౌల్‌లోకి తీసుకోవాలి. ఉడికించిన పాస్తాని ఒక ప్లేట్‌లో ఉంచి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ప్యాన్‌లో నూనె వేసి వేడిచేసి అందులో ఉల్లిపాయ ముక్కలు, పచ్చి మిర్చి వేసి వేయించుకోవాలి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను కూడా వేసి రెండు నిమిషాలు ఉడకనివ్వాలి. ఇప్పుడు టమాట ముక్కలు కూడా వేసి ఉడకనివ్వాలి. ఈ మిశ్రమంలో మైదా కూడా వేసి బాగా కలుపుకోవాలి. తర్వాత పాలు లేదా పక్కన పెట్టుకున్న మరిగించిన నీరు, కారం, ఉప్పు, మసాలా పొడి అన్నీ వేసి బాగా కలపాలి. కొంత సేపు ఈ మిశ్రమాన్ని ఉడకనిచ్చి స్టౌ నుంచి దించే ముందు ఉడికించి పెట్టుకున్న పాస్తాను ఇందులో కలుపుకోవాలి. కొద్దిగా చల్లారాక కొత్తిమీరతో గార్నిష్ చేసి వేడి వేడి పాస్తాని పిల్లలకందించండి.

కావాల్సిన పదార్థాలు

పాస్తా - 1 కప్పు, నీరు - 4 కప్పులు
ఉల్లిపాయల తరుగు - 1/2 కప్పు
టమాటా తరుగు- 1/2 కప్పు
అల్లం వెల్లుల్లి పేస్టు- 1 టేబుల్ స్పూను
పచ్చిమిర్చి తరుగు - 1 టేబుల్ స్పూను
కారం- 1 టేబుల్ స్పూను
మసాలా పౌడర్ - 1/4 టీ స్పూను
మైదా - 3 టేబుల్ స్పూన్లు
పాలు- 1/4 కప్పు
ఆలివ్ నూనె- 2 టేబుల్ స్పూన్లు
కొత్తిమీర తరుగు - 1/2 కప్పు
ఉప్పు- సరిపడా

క్యారెట్ నూడిల్స్

కావాల్సిన పదార్థాలు

క్యారెట్లు (చిన్నవి) -2
పచ్చిమిర్చి తరుగు - 1 టేబుల్ స్పూన్, పసుపు- 1/4 టీ స్పూన్
నువ్వులు - 2 టేబుల్ స్పూన్లు
వెల్లుల్లి రేకలు -2
ఇంగువ - 1/2 టీ స్పూన్
ఆవాలు - 1 టేబుల్ స్పూన్
వర్మిసెల్లి నూడిల్స్ - 130 గ్రాములు, బఠాణీలు - 30 గ్రాములు, కాలిఫ్లవర్ తరుగు- 1/2 కప్పు, ఉప్పు- తగినంత
నూనె - 2 టేబుల్ స్పూన్లు
కొత్తిమీర తరుగు - 2 టేబుల్ స్పూన్లు

తయారుచేసే విధానం

ముందుగా క్యారెట్‌లని శుభ్రంగా కడిగి పల్చగా పైచెక్కు తీసి చిన్న ముక్కలుగా తరిగి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టౌపై ప్యాన్ పెట్టి కొద్దిగా నీరు పోసి వర్మిసెల్లి నూడిల్స్‌ని రెండు నిమిషాల పాటు ఉడికించాలి. తర్వాత నీరు లేకుండా నూడిల్స్‌ని ఒక బౌల్‌లోకి తీసి పక్కన పెట్టుకోవాలి.

ఇప్పుడు ఒక ప్యాన్ తీసుకుని నూనె వేడెక్కిన తర్వాత ఆవాలు, ఇంగువ, పసుపు, వెల్లుల్లి వేసి కొద్దిగా వేగిన తర్వాత కూరగాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కల్ని కూడా వేసి కొంతసేపు ఉడికించాలి. ముందుగా ఉడికించి పెట్టుకున్న నూడిల్స్‌ని అతుక్కోకుండా ఫోర్క్‌లో విడదీసి కొద్దిగా ఆరిన తర్వాత కూరగాయ ముక్కల మిశ్రమంలో వేసి బాగా కలుపుకోవాలి. తర్వాత కొద్దిగా ఉప్పు వేసి రెండు నిమిషాల పాటు ఉడికించాలి. పూర్తిగా ఉడికిన తర్వాత నూడిల్స్ మిశ్రమాన్ని సర్వింగ్ ప్లేట్స్‌లోకి తీసుకుని క్యారెట్ ముక్కలు, కొత్తిమీర తరుగులో గార్నిష్ చేసి అతిథులకు అందించండి.

పోహా



కావాల్సిన పదార్థాలు

కూరగాయల ముక్కలు - 1 కప్పు (క్యారెట్, బీట్‌రూట్, టమాటా, క్యాప్సికం), అటుకులు- 4 కప్పులు, పచ్చిమిర్చి తరుగు -1 టేబుల్ స్పూను
కారం -1 టేబుల్ స్పూన్
జీడిపప్పు- 3 టేబుల్ స్పూన్లు, పల్లీలు - 5 టేబుల్ స్పూన్లు, పుట్నాలు - 3 టేబుల్ స్పూన్లు
కరివేపాకు- 5 రెబ్బలు, పసుపు- 1/2 టీ స్పూను
ఉప్పు- తగినంత, నూనె - 4 టీ స్పూన్లు

తయారుచేసే విధానం

ముందుగా అటుకులని నీళ్లలో వేసి రెండు నిమిషాల తర్వాత ఒక బౌల్‌లోకి తీసి పక్కన పెట్టుకోవాలి. ప్యాన్‌లో నూనె వేసి వేడిచేయాలి. అందులో పల్లీలు వేసి వేయించుకోవాలి. తర్వాత జీడిపప్పు, పచ్చిమిర్చి కూడా వేసి వేయించాలి. జీడిపప్పు బంగారు రంగులోకి వచ్చాక అందులో కరివేపాకు, పుట్నాలను కూడా వేసి మరికొంతసేపు వేయించాలి. ఇప్పుడు క్యారెట్, బీట్‌రూట్ ముక్కల్ని కూడా వేసి కొద్దిగా వేయించి రెండు నిమిషాలు మగ్గనివ్వాలి. ఈ ముక్కలు ఉడికిన తర్వాత టమాట, క్యాప్సికం ముక్కల్ని కూడా వేసి మరికొంత సేపు ఉడికించాలి. కూరగాయల ముక్కలు పూర్తిగా ఉడికిన తర్వాత అటుకులు, పసుపు, ఉప్పు, కారం వేసి బాగా కలిపి 10 నిమిషాలు ఉడికించాలి. తర్వాత వేడి వేడి పోహాని సర్వింగ్ ప్లేట్స్‌లోకి తీసి అతిథులకి అందించండి.

పదాలు పూరించండి

ఇక్కడ ఐదు బొమ్మలున్నాయి. అయితే వాటి ఇంగ్లిష్ పేర్లలో ఒక అక్షరం మిస్సయింది. ఆ అక్షరాన్ని కలిపేస్తే పదం పూర్తవుతుంది. బొమ్మల ఆధారంగా మిస్సయిన అక్షరాలను నింపేయండే!



__ arrot

__ emon

__ trawberry

__ pple

__ rapes

జ: c, l, s, a, g

కనిపెట్టండి

రెండు కుందేళ్లు ఓ గార్డెన్‌లో మొక్కలకి నీరు పడుతున్నాయి. అయితే ఆ తోటలో కింద ఇచ్చిన ఆరు బొమ్మలు దాగున్నాయి. ఇంతకీ అవెక్కడున్నాయో కనిపెట్టేయండి.!





లిటిల్ స్టార్

హాయ్ ఫ్రెండ్స్ నేనొక క్రికెట్ స్టార్‌ని! ఇది నా చిన్ననాటి ఫోటో. ఇంతకీ నేనెవరో చెప్పండి?

జ: సచిన్ టెండూల్కర్

ఏ నీడ ఎవరిది?

ఇక్కడ కొన్ని జంతువులు వాటి ఎదురుగా నీడలు ఉన్నాయి. ఏ జంతువు నీడ ఎక్కడుందో గుర్తించి వాటిని జతచేయండి.



నీడతో బొమ్మ

పిల్లలూ! మీకు కుక్క బొమ్మంటే భలే ఇష్టం కదూ! చేతి వేళ్లతో కుక్క బొమ్మ ఎలా చేయచ్చో ఇక్కడ చూసి, చీకటి గదిలో క్యాండిల్ వెలిగించి మీరూ ప్రయత్నించండి.





లెక్కించండి?

ఇక్కడ బాక్సుల్లో కొన్ని బొమ్మలుంచాం! మీరు చేయాల్సిందేంటంటే ఒక్కో వరుసలో ఉన్న బొమ్మల్ని కూడి ఆ సంఖ్యను పక్కనున్న బాక్సులో రాసేయడమే.

దారి కనుక్కోండి?





బాస్కింగ్ షార్క్

పిల్లలూ!

సముద్రంలో ఉండే సొరచేపల్లో పెద్ద సొరచేప ఏదంటే షార్క్ అని ఠక్కున చెప్పేస్తారు. అయితే ప్రపంచంలో అత్యంత పెద్దదైన సొరచేప వైట్ షార్క్. దాని తర్వాత స్థానంలో నిలిచిన సొరచేపే బాస్కింగ్ షార్క్. 5200 కేజీల బరువుండే ఈ బాస్కింగ్ షార్క్‌లు 30-35 అడుగుల పొడవుంటాయి. ఈ రకం సొరచేపలు ఆహారం కోసం తమ నోటిని ఒక మీటరు వెడల్పున తెరిచివుంచగలవు. అయితే పెద్ద పరిమాణంలో కనిపించే బాస్కింగ్ చేపల దంతాలు మాత్రం చాలా చిన్నగా ఉంటాయి. గోరు వెచ్చని నీటిలో ఉండేందుకు ఇష్టపడే ఈ సముద్ర చేపలు నాచులో ఉండే అతిచిన్న జీవాల్ని తినడానికి ఇష్టపడుతుంటాయి. పెద్దగా నోటిని తెరిచుంచటంతో నాచుతో పాటు ఎక్కువ నీటిని లోపలికి పంపించినా వీటి తల వెనుక భాగంలో అరలు అరలుగా ఉండే మొప్పలు నాచులోని నీటిని వేరుచేసి ఎక్కువకాలం ఆహారాన్ని భద్రపరుస్తాయి. ఇలా వీటి ఆహారాన్ని శుద్ధిచేయడంలో ఏడాది పొడవునా పనిచేసే మొప్పలు చలికాలంలో వాటినుండి వేరుపడి వసంత రుతువులో కొత్తవి ఏర్పడతాయి. ఈ సొరచేపల కాలేయం వాటి మొత్తం బరువులో ఒకటో వంతు బరువుంటుంది. సూర్యకిరణాల కాంతి పడేలా సముద్ర తీరప్రాంతాల్లో ఎక్కువగా తిరుగుతుండే వీటిని సన్ ఫిష్ అని కూడా పిలుస్తారు. పసిఫిక్ ,అట్లాంటిక్ మహా సముద్రాలతోపాటు, న్యూజిలాండ్ దగ్గరలోని సముద్రం జపాన్, మధ్యధరా సముద్రం, దక్షిణ ఆస్ట్రేలియా లోని సముద్రాలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. అయితే వివిధ రకాల వస్తు ఉత్పత్తుల కోసం వీటిని వేటాడటంతోపాటు... సముద్రాల్లో సంచరించే టైగర్ జాతి సొరచేపలు వీటి పిల్లలను ఎక్కువగా తినేస్తుండటంతో ప్రస్తుతం ఇవి అంతరించిపోతున్న సొరచేప జాతుల్లో భాగమయ్యాయి. ✦

పదవికాసం - 16

కూర్పు: టి.డి. ప్రసాద్

1		■	2		■	3		■	4
	■	5		■	6		■	7	
■	8		■	9		■	10		
11		■	12		■	13			■
	■	14		■	15		■	■	16
■	17		■	18		■	19		■
20		■	21		■	22		■	23
	■	24		■	25		■	26	■
■	27		■	28	■	29	30	■	31
32				■	33	■	34		

ఆధారాలు

అడ్డం

1. ఎండ తగలకుండా తలపై నిలుపుకునేది (2)
2. ముందు మంద చేరితే చిరునవ్వు (2)
3. గర్వం (2)
5. బావి (2)
6. వృథా (2)
7. వాములు ఏకవచనం (2)
8. ఇవే చివరి ఎన్నికలంటూ పోటీ చేసిన --ణానిధి (2)
9. బోధించేది (2)
10. స్త్రీ, కోమలంగా ఉండేది (3)
11. చేను (2)
12. గ్రామం (2)
13. వరుస మారిన కనకం (3)
14. చివర (2)
15. నీటిలో పచ్చగా ఉండే పాకుడు (2)
16. ప్రభంజనంగా ఉద్యమం సాగింది మొదట్లో (1)
17. నడిచేందుకు కాలికి వేసుకునేది (2)
18. సమానం (2)
19. మైకం, నిషా (2)
20. మహిళలు నుదుట పెట్టుకునేది (2)
21. భగ్నం తారుమారైంది (2)
22. -- కి ఎగెర లేనిది ఆకాశానికి ఎగురుతానన్నట్లు (2)
23. ప్రత్యేక తెలుగు రాష్ట్రాల్లో ఏపీ.. రెండోది (1)
24. తగులబడు 5,3 (2)
25. తుక్కు, పనికిరానిది (2)
26. కష్టనష్టాలతో పాలన సాగుతోంది తొలినుంచి (1)
27. పోటాపోటీలో పోటీయే లేదు (2)
28. జయహోలో తొలి రెండు గతించాయి (1)
29. రమ్మని పిలవండి (2)
32. తనకింద నలు పెరుగనిది (4)
33. 16,23,26,28 కలిపితే ఆంధ్రప్రదేశ్‌కు అమలు కాని ప్రధాన హామీ (1)
34. తవ్వుతున్నారు ఇంకుడు --- (3)

నిలువు

1. ఛత్రపతి రెండో భాగం లేదు (2)
2. సుఖం, సౌఖ్యం (2)
3. ధనం, కారణం (2)
4. దు:ఖించు, తల్లడిల్లు (3)
5. హిందీ సౌ (2)
6. దు:ఖం, బాధ (2)
7. పొట్టి, కురచ (3)
8. కాగితంపై రాసేది (2)
9. నీరు తోడేందుకు భూగర్భంలో వేసేది (2)
10. చీర (2)
11. వంట వండేందుకు దీన్ని ముట్టించాలి (2)
12. మర్రి చెట్టుకు వేలాడేది (2)
13. కాంస్యం (2)
14. ఇంటిపైన ఉండేది (2)
15. పేరు, బొట్టు (2)
17. వృక్షం (2)
18. సమావేశం (2)
19. మన్ను (2)
20. సింగరేణి నల్లబంగారం (2)
21. లగ్నం సరిగా లేదు (2)
22. లేఖ (3)
24. పైకి వెంటాడు (3)
27. యువతి, పడుచు (2)
30. బొత్తాం పైకి (2)
31. వృశ్చికం (2)

సుడోకు

		1	3	5	6	8	7	4
8		4		9	1		2	
6			8		2			3
3	8							
4			5	2	8			7
							6	8
1			6		5			9
	6		4	8		1		2
7	4	3	2	1	9	6		

గతవారం జవాబులు

7	9	2	1	8	3	4	6	5
3	1	4	9	5	6	8	7	2
5	8	6	7	4	2	1	9	3
1	6	5	3	7	9	2	8	4
4	2	8	6	1	5	7	3	9
9	3	7	8	2	4	6	5	1
2	4	3	5	6	8	9	1	7
6	7	9	2	3	1	5	4	8
8	5	1	4	9	7	3	2	6

1 పొ	2 దు	పు	■	3 బో	ణీ	■	4 త్ర	పా	■
5 రి	మ్మ	■	6 అ	టు	■	7 కా	యం	■	8 నే
ల్లు	■	9 ని	న్న	■	10 చా	కు	■	11 గ	త
12 ద	13 రి	ద్ర	■	14 పొ	డి	■	15 వా	రం	■
■	క్తం	■	16 ఆ	త్రం	■	17 బి	లం	■	18 వ
19 అ	■	20 కా	డి	■	21 అ	డ్డా	■	22 క	క్షి
■	23 ద్ర	వ్యం	■	24 వి	శ్వం	■	25 మూ	లం	■
26 ఎ	ము	■	27 క	త్తు	■	28 ఈ	దు	■	29 న
గ్ర	■	30 దా	దం	లు	■	ర్శ	■	31 ప	ర్సు
■	32 క	టుం	బం	■	33 మ్మ	■	34 ఈ	గ	లు

తాబేళ్లు.. నిండు నూరేళ్లు

తాబేళ్లకు కేలండర్లో మనిషో రోజు ఇచ్చేశాడు. అదే 23 మే. భూమ్మీద 20 కోట్ల ఏళ్ల నుంచి మనుగడ సాగిస్తున్న ఇవి జంతుజాలానికి తాతముత్తాతలన్న మాట. కానీ ఇప్పుడు వాటి పరిస్థితి అస్సలు బాలేదు. ఉన్న 331 తాబేలు జాతుల్లో ఏ జాతిని తీసుకున్నా అన్ని అంతరించిపోయే దశకు చేరుకున్నాయి. మన ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా కనిపించే నక్షత్ర తాబేళ్ల పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉంది. గాలాపోగస్ దీవుల్లోని తాబేళ్లు వారాలపాటు ఆహారం లేకుండా మనగలవు. బేబీ వెస్టన్ పెయింటెడ్ తాబేళ్లు చలికి గడ్డకట్టుకుపోయినా తిరిగి మామూలుగా జీవించగలవు. గాలి పీల్చకుండా చాలా రోజులు బతికేయగలవు. కానీ మనిషి దెబ్బకు మాత్రం తుడిచిపెట్టుకుపోతున్నాయి. అక్రమ వేట. వాటి సహజ ఆవాసాల్ని మనిషి కబ్జా చేయడం, జల కాలుష్యం, పర్యావరణ మార్పులతో తాబేళ్లు అంతరించిపోతున్నాయి. ఈ ముద్దు ముద్దు జీవాల ఉనికి ఉండాలంటే ఆహారానికి, వైద్యానికి, అలంకరణకు, అదృష్టానికి వీటిని బలి చేయకూడదు. •











కంటిని నమ్మొద్దు

కళ్లతో చూసిందంతా నిజం కాదనే మాటను నమ్మాలంటే చెన్నైలోని ఇంటరాక్టివ్ 3డి ఆర్ట్ మ్యూజియానికి వెళ్లొస్తే సరి. అక్కడి ఈస్ట్‌కోస్ట్ రోడ్‌లోని స్నో కింగ్‌డమ్ వద్ద ఉంటుందీ క్లిక్ ఆర్ట్ మ్యూజియం. ఆప్టికల్ ఇల్యూషన్‌తో కళాకారుడు ఏపీ శ్రీధర్ మనల్ని మాయ చేసేస్తాడు. గోడకు తగిలించిన పెయింటింగ్‌ల్లోంచి డాల్ఫిన్‌లు దూకుతున్నట్టు, పాము మీదకు వచ్చినట్టు, ఎద్దు కాలు దువ్వినట్టు అనిపిస్తాయి. వెనీస్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడి బోట్‌లో వర్చువల్ అనుభూతి పొందొచ్చు. జామెట్రికల్ ట్రిక్స్‌తో చిట్టి మనుషులుగా కనిపించొచ్చు. నడుం వరకు పక్కకు పెట్టి కూర్చున్న ఫోజివ్వొచ్చు. దేశంలోనే తొలి 3డి ఆర్ట్ మ్యూజియమిది. ఫ్రెంచ్‌వాళ్లు దీన్ని టోంప్లే (కళ్లను మోసం చేసేది)గా పిలుస్తారు. ఒక కోణంలోంచి చూస్తే మాత్రమే ఇవి 3డిలో కనిపిస్తాయి. లేకపోతే ఏదో గోడపై మరకల్లానో, నేలపై అడ్డంకుల్లానో అనిపిస్తాయి. అందుకే పాదాల గుర్తులను పెడతారు. వాటిపై నిల్చుని చూస్తే ఈ మాయా చిత్రాల దర్శనం కలుగుతుంది. మొత్తం 24 వైవిధ్యమైన అంశాలతో 3డి ట్రిక్స్ ఉంటాయి. ●

Check List

Book Number	KNSRGB122	Date	03/09/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	No		
Missing Pages	No		
Prepared By	Mouni	Cutting By	Mounika
Scanned By	Shameera	Pages	29